# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శనివారం07 డిసెంబర్2024

Digital Edition


# డిసెంబర్ 7న నల్గొండ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి .




ప్రజా గొంతుక డెస్క్ నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ మేరకు ఆఫీసర్లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.బ్రహ్మణ వెల్లెంల ఎత్తిపోతల పథకం ద్వారా కాల్వలకు నీటి విడుదల చేయడంతోపాటు దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లో యూనిట్-2 ద్వారా విద్యుదుత్పత్తిని సీఎం ప్రారంభిస్తారు.నల్లగొండలోని మెడికల్ కాలేజీని ప్రారంభించి అక్కడే నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారు. వీటితోపాటు నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని రైతుబజార్ వద్ద స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పనులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ పక్కనే ఎస్ఎల్బీసీ వద్ద 'రాజీవ్ ప్రాంగణంలో' ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు. సీఎం రేవంత్రెడ్డి పర్యటన నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పటిష్టమైన బందోబస్తుకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, కలెక్టర్తో కలిసి పర్యవేక్షించారు. సీఎం పర్యటన సందర్భంగా పోలీస్ బందోబస్తు కోసం మల్టీ జోన్ 2 ఐజీ సత్యనారాయణ ఏర్పాట్లను పరిశీలించారు.




## భాగ్యనగరి రోడ్లపై

# సరికొత్త సిటీ బస్సులు..

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్, సికింద్రాబాద్ రోడ్లపై కొత్తగా మరిన్ని ఎలక్ట్రిక్ సిటీ బస్సులు పరుగులు పెట్టబోతున్నాయి. పర్యావరణ హిత ఎలక్ట్రిక్ బస్సులను టీఎస్ఆర్టీసీ అధికారులు అందుబాటులోకి తీసుకుని రానున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దశలవారీగా మొత్తం 1,500 ఎలక్ట్రిక్ బస్సులను వినియోగంలోకి తీసుకుని రావడానికి అధికారులు చర్యలు తీసుకుంటోన్నారు.కాలుష్యాన్ని నివారించడం, ప్రయాణికులకు మరింత మెరుగైన ప్రయాణ వసతిని కల్పించడంలో భాగంగా ఎలక్ట్రిక్ బస్సులను నడిపించనున్నారు. ఇప్పటివరకు 204 ఎలక్ట్రిక్ ఏసీ/నాన్ ఏసీ బస్సులను వివిధ మార్గాల్లో ప్రవేశపెట్టారు. కొత్త ప్రోటో ఎలక్ట్రిక్ బస్సులు అవి.హైదరాబాద్‌లో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే నడిపేలా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంది టీజీఎస్ఆర్టీసీ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 500 బస్సులను అందుబాటులోకి తీసుకుని రావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సిటీలో ఇప్పటికే 204 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది.వాటిల్లో 50 వరకు ఏసీ బస్సులు ఉన్నాయి. మిగిలినవి ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్‌లుగా అందుబాటులోకి తెచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరిదైన నాలుగో త్రైమాసికంలో మరో 353 బస్సులను వివిధ మార్గాల్లో నడిపించాలని నిర్ణయించింది టీజీఎస్ఆర్టీసీ. వీటితో పాటు మరో 446 అంతర్రాష్ట్ర బస్సులు కూడా తీసుకుని రానుంది.ఈ బస్సు పొడవు 12 మీటర్లు. 35 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సులో మొబైల్ ఛార్జింగ్, సీటు బెల్ట్ సదుపాయం ఉంటుంది. ప్రతి బస్సులోనూ మూడు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంటుంది. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. గమ్యస్థానాల వివరాలు కోసం బస్సులో నాలుగు ఎల్ఈడీ బోర్డులను ఏర్పాటు చేశారు.

# 2వేల మందితో ఎస్‌డీఆర్ఎఫ్.

## ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం(ఎస్‌డీఆర్ఎఫ్)ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు 2వేల మంది సిబ్బందితో ఏర్పాటైన ఎస్‌డీఆర్ఎఫ్..భారీ అగ్ని ప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు అత్యవసరంగా సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా మార్పు చెందనున్నాయి.జులై, ఆగస్టు నెలల్లో సంభవించిన వరదలకు పలు ప్రాంతాలు నీటమునిగిన క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షుతులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే ఎస్‌డీఆర్ఎఫ్‌ను తీర్చిదిద్దడంతో పాటు ఆధునికీకరించేందుకు ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో అధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలు కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సుల్లో శిక్షణ ఇప్పించారు. అగ్నిమాపక శాఖకు చెందిన వెయ్యి మందికి తమిళనాడులోని అరక్కోణం, మహారాష్ట్రలోని పుణే, గుజరాత్‌లోని వడోదరా, ఏపీలోని కృష్ణాజిల్లాలో ఉన్న ఎన్డీఆర్ఎఫ్ కేంద్రాల్లో శిక్షణ ఇప్పించారు.



## మోడీకి షేక్ హ్యాండ్ ఇచ్చిన ఖర్గే

ప్రజా గొంతుక డెస్క్ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నివాళులు అర్పించారు. ఈ సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ వీడియోలో..ఖర్గే మోడీకి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఇద్దరూ ఒకరితో ఒకరు ఆప్యాయంగా మాట్లాడుకోవడం, నవ్వుకోవడం వీడియోలో కనిపిస్తుంది. ప్రధాని మోడీ, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాలను ఈ వీడియోలో చూడవచ్చు. మహాపరినిర్వాన్ దివస్ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన నెటిజన్లు తమ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో వ్యక్త పరుస్తున్నారు.





# సీఎంగా ఫడ్నవిస్ తొలి సంతకం..

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్ ప్రమాణస్వీకారం చేశారు. ముచ్చటగా మూడోసారి గురువారం సీఎంగా ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం ఒక పేషెంట్‌కు ఆర్థిక సాయంపై చేశారు.పూణెకు చెందిన రోగి చంద్రకాంత్ శంకర్ కుర్వాడేకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.5లక్షల సాయం అందించే ఫైల్‌పై ఫడ్నవిస్ తొలి సంతకం చేశారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ఫ్లాంట్(ఎముక మజ్జ మార్పిడి చికిత్స) కోసం రూ.5 లక్షల సాయం చేసి మానవత్వం చాటుకున్నారు.ముంబైలో జరిగిన ప్రమాణస్వీకారంలో ముఖ్యమంత్రిగా ఫడ్నవిస్‌తో పాటు డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యమంత్రులు చంద్రబాబు, నితీష్ కుమార్, యోగి ఆదిత్యనాథ్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్, చిరాగ్ పాశ్వాన్‌తో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. క్రికెటర్ సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ స్టార్స్ షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, రణవీర్ సింగ్, మాధురీ దీక్షిత్ వంటి ప్రముఖులు హాజరయ్యారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల 2024 ఫలితాల్లో మహాయుతి 235 సీట్లతో భారీ విజయాన్ని సాధించింది. 132 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ కేవలం 16 స్థానాల్లో గెలుపొందగా%ా% భాగస్వామ్య పక్షాలు శివసేన (యుబిటి), ఎన్‌సిపి (శరద్ పవార్ వర్గం) వరుసగా 20, 10 స్థానాలను గెలుచుకున్నాయి.



## రైతులకి ఆర్బీఐ బంపర్ అఫర్..

ప్రజా గొంతుక డెస్క్ ఆర్బీఐ ఎంపీసీ సమావేశంలో గవర్నర్ శక్తికాంత దాస్ కొన్ని కీలక ప్రకటనలు చేసారు. ఇందులో రేపో రేటుకు సంబంధించి రేపో రేటు ఎప్పటిలాగే 6.5 శాతంగా కొనసాగిస్తూ ఎలాంటి మార్పు చేయలేదు.అలాగే వ్యవసాయ రంగానికి ప్రయోజనం చేకూరుస్తు ఒక ముఖ్యమైన ప్రకటన చేసారు. చిన్న ఇంకా మధ్యతరహా రైతులకు ఆర్థిక సహాయం అందించే ప్రయత్నంలో భాగంగా ఆర్బీఐ రైతులకు ఎలాంటి పూచీకత్తు లేని రుణాల పరిమితిని పెంచింది.ఆర్‌బీఐ రైతులకు ఎలాంటి పూచీకత్తు లేని రుణాల పరిమితిని పెంచింది. ఈ పరిమితి ఇప్పుడు రూ.1.6 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచారు. దీని వల్ల చిన్న రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ నిర్ణయంతో రైతులు ఇకపై రూ.2 లక్షల వరకు రుణాల కోసం బంగారం/ఇల్లు లాంటివి తనఖా పెట్టాల్సిన అవసరం ఉండదు. ఇంతకుముందు ఈ పరిమితి రూ.1.6 లక్షలుగా ఉంది, అంటే ఇంతకుముందు ఎలాంటి తనఖా లేకుండా రైతులు రూ.1.6 లక్షల వరకు మాత్రమే లోన్ తీసుకునే అవకాశం ఉండగా, ఇప్పుడు ఆ పరిమితి రూ.2 లక్షలకు పెరిగింది.ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం, రైతులు ఇప్పుడు ఎలాంటి తనఖా లేకుండా రూ. 2 లక్షల వరకు లోన్ తీసుకోవచ్చు,

## బస్టాండ్ చిరు వ్యాపారులు సహకరించాలి

ప్రజా గొంతుక డిసెంబర్ 6 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ వద్ద పూల బండ్లు పండ్ల బండ్లు ఇతర చిరు వ్యాపారస్తులు పోలీస్ మునిసిపల్ అధికారులకు సహకరించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకరించాలని దేవరకొండ ఎస్సై అజ్మీరా రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ అన్నారు. శుక్రవారం పండ్ల బండ్లు పూల బండ్ల వ్యాపారులతో మాట్లాడి సర్దుకొని దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జవాన్ బొల్లారం శరత్,ఎస్టీలు అంజి, మురళి, తదితరులు పాల్గొన్నారు

## వలిగొండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

వలిగొండ డిసెంబర్ 6 ప్రజా గొంతుక.ప్రతినిధి



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారుడు సంఘీశెట్టి క్రిస్టఫర్.మాట్లాడుతూ. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఈనాడు తెలంగాణ రాష్ట్రనీ సాధించామన్నారు. అంబేద్కర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం లేదన్నారు ఈ కార్యక్రమంలో మంటి రమేష్ రాపోలు కుమార్ మంటి లింగయ్య. జోగు యాదయ్య నకిరేకంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన వేణుగౌడ్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ యూత్ అధ్యక్షుడిగా రాణిగాని వేణుగౌడ్ గెలుపొందారు.ఈ సందర్భంగా వేణుగౌడ్ మాట్లాడుతూ.... తనను గెలిపించిన జగద్గిరిగుట్ట డివిజన్ ఓటర్లకు, మద్దతిచ్చిన నాయకులకు, మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 68వ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ప్రజా గొంతుక డిసెంబర్ 6 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద 68వ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, భారత భారతరత్న, బడుగు,బలహీన వర్గాల,దళిత వర్గాల కోసం నిరంతరం కృషిచేసిన నాయకుడు ఆయన ఆశయాల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఓటు హక్కు ద్వారా రాజ్యాధికారం కోసం పోరాటం చేసి ముందు నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి,లావుడి భాష నాయక్,మాకం చంద్రమౌళి, నల్ల దాసు సత్యనారాయణ యాదవ్, వెంకట్ గౌడ్,బొల్లిగుంట్ల రాంబాబు యాదవ్,కొత్తూరు కృష్ణ ప్రసాద్,పల్చ మల్లేష్,నిరశ,రమేష్,సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండల కేంద్రంలోవనమాల మహేందర్ నూతన హర్ష ఎలక్ట్రానిక్స్ షాపు నునల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి లో రాణించాలని అన్నారు తదనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి గాలి రవి కుమార్ గౌడ్,రాష్ట్ర బి.ఆర్.యస్ నాయకులు పాశం గోపాల్ రెడ్డి,గుర్రంపోడు మాజీ సర్పంచ్ షేక్ సయ్యద్ మీయ,పిట్టలగూడెం మాజీ సర్పంచ్ పోలే రామచంద్రం,బి.ఆర్.యస్ నాయకులు వెలుగు రవి,తిరుపతి రావు,కలకొండ వెంకటేశ్వర్లు,శ్రీరాములు, ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొమ్ము పవన్

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):

మెదక్ మండల యువజన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన కొమ్ము పవన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూమండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తాననిఅన్నారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి



డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఈ రోజు వేలేరు అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ హాజరై మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ గొప్ప మాటలు గుడిమెట్ల దగ్గర కూర్చుంటే అడుక్క తినాలి బడి మెట్ల దగ్గర కూర్చుంటే మేధావుల వలె గొప్పవాళ్ళం అవుతాము అని బోధించిన మాటలు చాలా గొప్పవని సద్దాం హుస్సేన్ కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అధ్యక్షులు సోంపల్లి మొగిలి, మోతే మొగిలి, భూపతి, సంపత్, కనుకం, రాజయ్య, అక్కల శంకర్, శ్రీనివాస్, ధర్మేందర్, మోతే రాజు, చింటు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు..

## ఐదు గ్యారంటీల అమలు కై ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్ష

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల




శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా ప్రచార కమిటీ ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తాలో డి.ఎస్.పి నాయకులు విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో పేద,మధ్య తరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ ప్రజలకు విద్య,వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లు"సాధనకై జిల్లా కేంద్రాల్లో కలెక్టర్కు మండల కేంద్రాల్లోని ఎమ్మార్వో లకు వినతిపత్రాలు అందించిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టింది.ధర్మ సమాజ్ పార్టీ ప్రధానమైన డిమాండ్లు: 1.ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి మరియు ప్రతి గ్రామంలో అత్యాధునికమైన స్కూల్ మరియు కాలేజ్ ని నిర్మించాలి. 2.ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యాన్ని అందించాలి.ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ ని నిర్మించాలి. 3.ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవ ప్రదమైన పనిని కల్పించాలి. 4.అర్హులైన వారి అందరికీ సాగునీటి సౌకర్యం తో ఒక ఎకరం వ్యవసాయ భూమి ని ఇవ్వాలి. 5.అర్హులైన వారి అందరికి 200గజాల స్థలంతో4గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి అని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంగపెల్లి రామస్వామి, నందిపాటి రాజు, తాళ్లపెల్లి చంద్రశేఖర్, గోడిసెల సురేందర్, గుడిసెల అజయ్, క్రాంతి, సందీప్, కళ్యాణ్, కిరణ్, మారుతి, ప్రేమ్, అక్షయ్, తెలంగాణ బీసీ జాగృతి సీనియర్ నాయకులు మ%శీ%చర్ల సదానందం, ధర్మ సమాజ్ పార్టీ మంచిర్యాల్ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి ఏదునూరి రమేష్, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వడ్డెపెల్లి మనోహర్, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, బీసీ నాయకులురామగిరి రాజా చారి,అందె సంతోష్ బాబు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టిజేఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్




భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జాని, బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేందర్, కొత్తపల్లి మధు,కొల్లోజు నాగేంద్రా చారి,కొత్తపల్లి కుమార్ లతో కలిసి శుక్రవారం హుజూర్ నగర్ నియోకవర్గ కేంద్రం లోని టీజేఏ ప్రెస్ క్లబ్ నందు మహానీయుడి చిట్టబటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా,రాజకీయవేత్తగా,సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉందన్నారు.దళితులు, మహిళలు,కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన. భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ అని ముద్దుగా పిలుచుకునే భారతరత్న డాక్టర్ భీమ్రావ్ రామ్జీ అంబేద్కర్ వర్ధంతి జ్ఞాపకార్థం ఏటా డిసెంబర్ 6 న మహా పరినిర్వాణ్ దివస్ జరుపుకుంటామన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను నెరవేర్చేలా భారతదేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చేలా కృషి చేయాలని కోరారు

## అన్ని వర్గాల ప్రజల ఆశయాలు ఆకాంక్షలు హక్కులను రక్షణ కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి



దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు, హక్కులను అందించి రక్షణ కల్పించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె.ఆర్ నాగరాజు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశలు ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా హక్కులను కల్పించి ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించారని తెలిపారు ఎంతో ముందు చూపుతో రాజ్యాంగంలో అన్ని అంశాలను పొందుపరిచిన గొప్ప జ్ఞాని అంబేద్కర్ అని తెలిపారు ఈరోజు ప్రతి ఒక్కరం తల ఎత్తుకొని జీవించగలుగుతున్నాం అంటే అంబేద్కర్ అని చెప్పారు రచించిన రాజ్యాంగం వల్లనే అని అలాంటి రాజ్యాంగంపై ఇప్పుడు దాడి జరుగుతుందని అన్నారు కులాల పేరిట మతాల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని దానిని మనమందరం ఐక్యమత్యంతో సమర్థవంతంగా తిప్పి కొట్టాలని సూచించారు ప్రతి ఒక్కరు అంబేద్కర్ బాటలో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు

## నూతన పట్టు వస్త్రాకర్ణ మహోత్సవం

ప్రజా గొంతుక డిసెంబర్ 6 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ

నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్గుమ్మడవల్లి లావణ్య జనార్ధన్ కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు కొండమల్లేపల్లి మండల పరిధిలోని దోనియాల రోడ్ వాసవి కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ చేయలేనిది.. రేవంత్ ఎలా చేస్తున్నారు..?

**ప్రజ గొంతుక ప్రతినిధి :- మక్తల్ నియోజకవర్గ 06-12-2024**




తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసిన హామీలు, ప్రమాణాలు, అభివృద్ధి మాటల తూటాలు, జల్, జమీన్, జాబ్స్ గురించి చేసిన మాటలు ఇప్పటికీ మన చెవుల్లో గిర్రుగిర్రు మని తిరుగుతూనే ఉన్నాయి.కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీలు వాగ్దానాలు ప్రమాణాలు మరిచి, ప్రజల అభివృద్ధిని చూడకుండా ఓట్లను కురిపించే వ్యవస్థలను తయారు చేయడం చూశాం. అయితే కేసీఆర్ మనోగతాన్ని పసిగట్టిన ప్రజలు మూడోసారి సీఎం సీటుకి ఆమడ దూరంలో ఉంచారు.కేసీఆర్ తన 10 సంవత్సరాల పాలనలో చేయలేని ఎన్నో సాహసోపేత నిర్ణయాలను, ఎన్నో పనులను సీఎం రేవంత్ రెడ్డి నేడు అవలీలగా చేస్తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధ్వంస పాలనను పునర్నిర్మాణం వైపు, అభివృద్ధి వైపు తీసుకువెళ్లేలా అడుగులు వేయడం చూస్తూనే ఉన్నాం.. కాంగ్రెస్ పార్టీ ఒక ఏడాది పాలన సందర్భంగా కేసీఆర్ వర్సెస్ రేవంత్ రెడ్డి పాలన గూర్చి చర్చిద్దాం! ప్రగతి భవన్ టు ప్రజా భవన్ ఆత్మగౌరవం అధికం గల తెలంగాణ ప్రజలకు, గద్దర్ లాంటి వాళ్లకు సైతం ప్రజాభవన్‌కు వెళ్లడానికి ప్రవేశ అనుమతి లేకపోవడం బాధాకరం. ప్రజల ఆస్తులను సొంత జాగీర్దార్ రాజ్యం లాగా అహంకారంతో ప్రవర్తించారు. అందుకే రేవంత్ రెడ్డి అధికారం అందుకున్న క్షణాల్లోనే కాంగ్రెస్ గేట్లు, బారికేడ్లను తొలగించి ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చి సామాన్య జనులకు సైతం ప్రవేశం కల్పించారు. ఇక కేసీఆర్ సీఎంగా ఉన్నంతకాలం సెక్రటేరియట్ వైపు చూడలేదు. కనీసం ప్రతిపక్ష నాయకుడిగా కూడా అసెంబ్లీకి రాకపోవడం.. వచ్చిన ఒకేసారి కేవలం 10-15 నిమిషాల పాటు ఉండిపోవడం రాజ్యాంగ సంస్థల పట్ల తనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది. అదే రేవంత్‌రెడ్డి గురించి తెలిసిన విషయమే కదా. నిరుద్యోగులకు ఉద్యోగాల హామీ! తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రభుత్వంలో కొలువు తీరాక పదే పదే లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని కేసీఆర్ హామీలు గుప్పిచ్చి, అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల్లో కనీసం 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వలేదు, సరికదా వారిలోనూ అస్మదీయులే ఎక్కువగా ఉండటం బాధాకరం. కానీ తన కుటుంబంలో అందరికీ ఆలస్యం చేయకుండా ఉద్యోగాలు ఇచ్చారు. అంతేగాదు.. పలుమార్లు ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, నిరుద్యోగుల మరణాలు. వీటితో పోలిస్తే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఒక ఏడాది కాలంలోనే 55వేల నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఘనత చూశాం. దళితుల విషయంలో.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన వెంటనే దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తామని, లేకపోతే తల నరుక్కుంటానని ఆడిన మాటను అడ్డంగా పాతర వేయడమే కాకుండా, కనీసం అంబేద్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని ఫొటోకి దండ వేసి నమస్కారం చేసిన సందర్భాలు చూశారా? ప్రతి పేద దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి అందిస్తామని చెప్పిన కేసీఆర్ ఆ తర్వాత మాట మార్చారు. హుజురాబాద్‌లో ఈటెల రాజేందర్‌ను ఎన్నికల్లో ఓడిం చడం కోసం రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి, తరువాత ఆ పథకాన్ని నీరు కార్చలేదా? కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళిత ఉప వర్గీకరణకు జ్యుడీషియల్ కమిషన్ వేసింది. అట్లానే ఇంది రమ్మ డబుల్ బెడ్ రూముల పథకాన్ని నిలబెట్టుకునే దశలో ఉంది. రైతుల విషయంలో.. ఎన్నికల ముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక పాక్షికంగా కొన్ని దశల్లో మాత్రమే అమలు చేశారు. అనాడు మల్లన్న సాగర్, సుందిళ్ల రైతులకు సంకెళ్లు వేసిన బీఆర్ఎస్ నేడు రైతులను రెచ్చగొట్టి రాజకీయ అస్థిరత్వం సృష్టిస్తోంది. పంట నష్టం, అప్పుల్లో ఉన్నప్పుడు, రుణమాఫీ లేకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చిన 12 నెలల కాలంలో దాదాపు 19,880 కోట్లు రుణమాఫీ, 7,625 కోట్లు రైతు భరోసా, 1,455 కోట్లు రైతు బీమా, ఉచిత విద్యుత్ 10,444 కోట్లు, సన్న వడ్ల బోనస్ కోసం 5,040 కోట్లు వరకు ఖర్చు చేయడం దేశ చరిత్రలోనే సాహసోపేతమైన చర్యలుగా చెప్పొచ్చు. ఫలితంగా అనంతర కాలంలో రైతుల ఆత్మహత్యలు చాలా వరకు తగ్గిన విషయం తెలిసిందే కదా ! రెవెన్యూ వ్యవస్థ, ధరణి సమస్యలు.. రెవెన్యూ వ్యవస్థలో ధరణితో కొత్త సమస్యలు సృష్టించడమే కాకుండా ఆస్మదీయులకే ఆయు ధంగా మారి కబ్జాలకు, తప్పుడు రిజిస్ట్రేషన్లకు, అవినీతికి అక్రమాలకు కేరాఫ్‌గా మిగిలింది. ఆనాడు రెవెన్యూ వ్యవస్థను విధ్వంసం చేసిన పాపాన్ని కడిగే దిశగా, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నత స్థాయి తటస్థ నిపుణులచే భూకమిషన్ వేసింది. త్వరలోనే ప్రజలు కోరు కున్న విధంగా భూ సంస్కరణలు రాబోతున్నాయి. కేజీ టూ పీజీ .. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్ల నుంచి కేజీ టూ పీజీ నాణ్యమైన విద్య ఉచితంగా అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పలుసార్లు చెబుతూ వచ్చిన కేసీఆర్‌కి, తొలి కేజీ టూ పీజీ విద్యాలయం కట్టడానికి 9 సంవత్సరాలు పట్టింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాకు ఒకటి చొప్పున ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించడం గొప్ప సంస్కరణగా చెప్పవచ్చు. నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భిన్నత్వంలో ఏకత్వం వైపు సమగ్రంగా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా పెద్ద మొత్తంలో పథకాన్ని ప్రవేశపెట్టడం గొప్ప పని. మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి.. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ-స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌గా చెప్పుకునే కాళేశ్వరం కథ అందరికీ తెలిసిందే కదా. తెలంగాణ ప్రజల కష్టార్జితంతో కట్టిన ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వ ధనదాహానికి బలైందనీ. రూ.97 వేల కోట్లు వ్యయం చేసి 97 వేల ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదని అధికారిక పార్టీ ఆరోపిస్తోంది. వార్డు మెంబర్ నుంచి దేశ ప్రధాని వరకు బీఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏటీఎం అంటూ పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. కేసీఆర్ పదవి కాలం ఉన్న ప్పుడు వర్షాలు దండిగా పడటంతో చివరకు వర్షం నీటిని కూడా కాళేశ్వరం నీళ్లుగా చెప్పుకునే దుస్థి తిని మనం చూసాం. ఇలా ఒకటేమిటి ఎన్నో చేసి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుంది. భవిష్యత్ కోసం హైడ్రా %ఁ% మూసీ! రాష్ట్రంలో చెరువులు, కుంటలు, నాలాలను కబ్జా చేసిన వాళ్లపై చర్యలు తీసుకుంటామని టీవీల ముందు మాట్లాడి, ఆ తర్వాత ఓట్ బ్యాంకు కొరకు హైదరాబాద్ ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టి కబ్జాదారులకు దాహసోమన్నాడనే అపవాదును మాజీ సీఎం కేసీఆర్ మూటగట్టుకున్నాడు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కన్నా భవిష్యత్ తరాల ప్రయోజనమే మిన్నగా ఆలోచించి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. అలాగే మూసీపై ఎన్నో డాంబికాలు పలికిన గత ప్రభుత్వం చేయలేని పనిని రేవంత్ రెడ్డి ధైర్యంగా మొదలు పెట్టడం చరిత్రలో నిలిచిపోయే చర్యగా అభివర్ణించవచ్చు.

## టి ఎన్ జి ఓ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి



జనగామ జిల్లా కేంద్రంలో( టి ఎన్ జి ఓ) నూతన భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా (టి ఎన్ జి ఓ) నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు అనంతరం భవన నిర్మాణ పనులకు వేద పండితులు నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో (టి ఎన్ జి ఓ) యూనియన్ నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్ అందుకున్న జర్నలిస్ట్ ఎల్లంపల్లి నర్సింలు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత దశాబ్ద కాలంగా మీడియా రంగంలో ఎన్నో అంశాల్లో రాణించి జాతీయ స్థాయిలో నేర, సామాజిక, రాజకీయ అంశాల్లో విశ్లేషణతో కూడిన వార్తా కథానాలను సమాజానికి అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల.. ప్రజలకు సంబంధించిన అంశాలను వార్తల రూపంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో గత పన్నెండు సంవత్సరాలుగా బెస్ట్ జర్నలిస్ట్ గా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి గ్రామీణ స్థాయిలో తన ప్రాథమిక విద్యనభ్యసించిన ఎల్లంపల్లి నర్సింలు 2004లో ఎలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి చేతుల మీదుగా ఉత్తమ విద్యార్థి అవార్డును అందుకున్నారు. విద్యాభ్యాసంలో చురుగ్గా ఉండే ఆ రోజుల్లోనే 'రాజీవ్ గాంధీ తరగని ఇంధన వనరులు' వ్యాసరచన పరీక్షలో మొదటి స్థానంలో నిలిచిన ఆయన అప్పటి మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోల్ల శశిధర్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ విద్యార్థి అవార్డును అందుకున్నారు. ఆటపాటల్లో చురుగ్గా పాల్గొనే అతను వాలీ బాల్ టోర్నమెంటుల్లోనూ అనేక బహుమతులు పొందారు. బాల్యదశలోనే 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' లో చేరిన ఆయన ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా సిద్దిపేటలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్నత విద్య (ఇంజనీరింగ్, ఎంబీఏ)ను పూర్తి చేశారు. అనంతరం ఫైనాన్షియల్ అనలిస్ట్, లెక్చరర్ గా విధులు నిర్వహించిన ఎల్లంపల్లి నర్సింలు వ్యాపార రంగంలోనూ మన్ననలు పొందారు. అంతే కాకుండా గత దశాబ్ద కాలంగా మీడియా రంగంలో తనదైన శైలిలో రాణిస్తూ పలుమార్లు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు అందుకున్నారు. నేర, సామాజిక, రాజకీయ అంశాల్లో వార్తా కథనాలు అందిస్తూ నవతేజ్ ఇన్స్టిటూట్ ఆఫ్ మీడియా అకాడమీ నుండి జర్నలిజం పట్టాను పొందారు. అనంతరం డిల్లీ వేదికగా ప్రశంసలు పొందారు. తాజాగా, మీడియా రంగంలో తాను అందిస్తున్న సేవలను గుర్తించిన 'ద అమెరికన్ యూనివర్సిటీ, యూఎస్ఏ వారు డిసెంబర్ 1న ముంబై లోని సోఫియా భాభా ఆడిటోరియం లో నిర్వహించిన కాన్వకేషన్ లో గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు జర్నలిస్ట్, డా. ఎల్లంపల్లి నర్సింలు కు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ యూత్ నాయకులను అభినందించిన కడియం కావ్య

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ గణపుర్ ప్రతినిధి



కాంగ్రెస్ యూత్ సంస్థాగత ఎన్నికలల్లో పోటీచేసి ఎన్నికైన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడియం కావ్య వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అన్ని వర్గాల ప్రజల ఆశయాలు ఆకాంక్షలు హక్కులను రక్షణ కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

ప్రజా గొంతుక ప్రతినిధి:- మక్తల్ నియోజకవర్గం.06-12-2024

దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు, హక్కులను అందించి రక్షణ కల్పించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు. డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలో అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వకిటి శ్రీహరి, మాజీ జెడ్పిటిసి లక్ష్మిరెడ్డి గారు ముఖ్య నాయకులు.పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశలు ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా హక్కులను కల్పించి ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించారని తెలిపారు ఎంతో ముందు చూపుతో రాజ్యాంగంలో అన్ని అంశాలను పొందుపరిచిన గొప్ప జ్ఞాని అంబేద్కర్ అని తెలిపారు ఈరోజు ప్రతి ఒక్కరం తల ఎత్తుకొని జీవించగలుగుతున్నాం అంటే అంబేద్కర్ అని చెప్పారు రచించిన రాజ్యాంగం వల్లనే అని అలాంటి రాజ్యాంగంపై ఇప్పుడు దాడి జరుగుతుందని అన్నారు కులాల పేరిట మతాల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని దానిని మనమందరం ఐక్యమత్యంతో సమర్థవంతంగా తిప్పి కొట్టాలని సూచించారు ప్రతి ఒక్కరు అంబేద్కర్ బాటలో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు






## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి,ఆర్, అంబేద్కర్ వర్ధంతి
జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ పడిదల రవికుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎక్స్ రోడ్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు మాదిగ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన భారతదేశానికి అందించినటు వంటి రాజ్యా ఫలాలవల్లే అన్ని వర్గాల ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఇలాంటి మహానుభావుడిని ఎప్పటికీ మరువరాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెటి లక్ష్మణ్,కనుకు జానయ్య, చింత సైదులు, ఏర్పుల నవీన, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

అంబేద్కర్ అందరివాడు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ
డిసెంబర్ 6 ప్రజా గొంతు ప్రతినిధి.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని ఆయన ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిన మహానుభావుడని అంబేద్కర్ అంటే అందరికీ గౌరవం ఉన్నదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పాశం సత్తిరెడ్డి. నూతి రమేష్‌కంకల కిష్టయ్య. గరిసే రవి బద్ద సంజీవరెడ్డి కుందారపు కొమురయ్య కొందూరు భాస్కర్ బత్తిని నగేష్ సహదేవ్ తదితరులు పాల్గొన్నారు

# శబరి యాత్ర .అయ్యప్ప మాల వేసుకున్న భక్తుని కల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం శబరి యాత్ర .అయ్యప్ప మాల వేసుకున్న భక్తుని కల ఆ శబరి గిరీష్ ని దర్శన భాగ్యం. ఈ యాత్రలో గురుస్వామి యొక్క ప్రాధాన్యత చాలా ఉంది 23 సార్లు శబరిమల యాత్ర చేసిన కాపుల నాగేశ్వర గురు స్వామి ప్రతి దేవాలయం యొక్క విశిష్టత దేవాలయం లో దాగి ఉన్న నిగూడా రహస్యాన్ని తెలియజేస్తూ స్వాములను కంటికి రెప్పలాగా చూసుకుంటూ శబరి యాత్రను ఇన్ని సంవత్సరాలు చేపిచ్చారు. మొదటి సారిగా తన ఆధ్వర్యంలో శబరి యాత్రకు బస్సు ద్వారా వెళ్ళుటకు స్వీకారం చుట్టారు. మరియు శరబందు గురుస్వామి 13 సార్లు పెద్ద పాదం చేసి అనుభవంతో తమతో వచ్చిన స్వాములను అడవి దారుల్లో ముళ్లబాటల్లో స్వాములకు మార్గదర్శకంగా ఉంటూ కరిమల యాత్ర కఠినమైన సులభంగా స్వామివారి పాటలతో యాత్ర మొత్తం పూర్తి చేయిస్తాడు నవీన్ స్వామి సంతు స్వామి అందరూ కలిసి మొదటిసారిగా శబరి యాత్ర తమ ఆధ్వర్యంలో నడిపించుటకు పూనుకున్నారు వీరు స్వాములందరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా గత యాత్ర అనుభవాలను పంచుకుంటూ జ్యోతి దర్శనం చూపిస్తారు. ఈ యాత్ర పది రోజులు 22 పుణ్యక్షేత్రాలు మకర జ్యోతిని దర్శన భాగ్యం మరియు స్వాములకి మధ్యాహ్న భోజనం సాయంత్రం అల్పాహారం కల్పిస్తున్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

నవీన్ స్వామి: 6302277522 సంతు స్వామి: 7396282420

శరబంద్ స్వామి గురుస్వామి: 7816034648

# బాలానగర్ హెచ్ ఏ ఎల్ లో అంబేద్కర్ వర్ధంతి


బాలానగర్ ప్రజా గొంతుక



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ హెచ్.ఎ.ల్ ఎస్సీఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి ని బాలానగర్ హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్.ఎ.ల్ జనరల్ మేనేజర్ రామ్మోహన్ రావు,యస్.ల్.ఆర్. డి.సి జనరల్ మేనేజర్ ప్రభుల్ మజూందర్, ముఖ్య అతిథిలు గా విచ్చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని, పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహానీయుని బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. రాజ్యాంగాన్ని కాపుడుకోవాల్సిన భాద్యత అందరి పై వున్నదని ఈరోజు భారత దేశంలో ప్రశాంతంగా నివసిస్తున్నాం అంటే అది బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ద్వారానే అందరం అనేక హక్కుల పొందుతున్నమని వారు తెలిపారు. నేడు ప్రపంచ దేశాలలో అయన జయంతి వర్ధంతులు ఘనంగా నిర్వహిస్తున్నారని వారు దేశానికి చేసిన సేవలను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్ మురళీకృష్ణ,సీడీ నగేష్,డీజీమ్ హెచ్.ఆర్ సూర్యకుమార్ రావుట్, చీఫ్ మేనేజర్ హెచ్.ఆర్ ప్రహ్లేద్, రికగ్నైస్డ్ యూనియన్ అధ్యక్షులు వెంకటాద్రి,గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాసబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు,అన్వర్ చంద్రరావు నాయక్, సిబ్బతుల్లాహ్, వెంకటపతి, షుకూర్,కుతాడి కృష్ణా,బాబీ,వెంకటేష్,నాగార్జున,కార్మిక్ సంఘ్ నాయకులు వెంగలరావ్, సుబ్బయ్య,శ్రీధర్, జీవన్,నాగేశ్వరావు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్,కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శులు శశి,చూడమన్, మాజీ అధ్యక్షులు వై.భాస్కర్ రావు,ఓబీసీ నాయకులు చలం,జోగారావు,సాయి, ప్రవీణ్,జయంతి, విజయశ్రీ,ధనుజయ్,కోటేశ్వరరావు, క్రాంతి,అనిత,మహేందర్,ఈశ్వర్,కృష్ణబాబు,శ్రీనివాస్,గడ్డం రమేష్,,పురుషోత్తం,సుదర్శన్, పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

# చల్లగుండ్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండలం అధ్యక్షులు చల్లగుండ్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ మహిళలు పేదలు వర్గాల ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని వాటిని రాజ్యాంగబద్ధంగా ఓటు వినియోగించుకోవడం ద్వారా సర్వజనులు రాజకీయ అధికారాన్ని సాధించి వేల సంవత్సరాలుగా అనుభవిస్తున్న అణచివేతల నుంచి వివక్ష నుంచి విముక్తులయ్యే మార్గం పొందాలని అన్నారు దీనికి బహుజన్ సమాజ్ పార్టీ అండగా నిలుస్తుందని సర్వజనహితాయ సర్వజనసుఖాయ నినాదంతో బెహన్ మాయావతి నాయకత్వంలో ముందుకెళ్తున్న బహుజన్ సమాజ్ పార్టీ నీ ఆదరించడం ద్వారా బలోపేతం చేయడం ద్వారా నాయకత్వం తీసుకోవడం ద్వారా సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆ దిశగా ప్రజలందరూ ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్,పాత్రికేయులు మోహన్,విద్యార్థి ఉద్యమ నాయకుడు కొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 130 డివిజన్ సూరారంలోని కృషి కాలనీ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం హన్మంత్ రెడ్డి బస్తి వాసులతో మాట్లాడుతూ... మొదటి గడిచిన సంవత్సరం లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉంది అని అడిగి తెలుసుకుని ప్రస్తుతం ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో అందిస్తున్న రైతుభరోసా , గృహజ్యోతి పథకం, 500 రూ గ్యాస్ సిలిండర్ వంటివి పేదప్రజలకు అండగా నిలుస్తుంది రేవంత్ సర్కార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, బెల్లం షామెల్, ఎం నర్సాగౌడ్, గుంజ శ్రీనివాస్, చాంద్ పాషా, పి గోపాల్, బి. టి శ్రీనివాస్, నాగిరెడ్డి, అంజిరెడ్డి, సత్తిరెడ్డి, గురువారెడ్డి, ఆనంద్, కే రాజు, తిరుపతి రెడ్డి, హరి కిరణ్, కరణ్, రాజు, చారి, యూసుఫ్, రమ్య, స్వాతి, బూసిరెడ్డి వాణి, అర్చన మరియు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఎమ్మెల్యే కు విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శుక్రవారం తెలంగాణ వడ్డెర సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం సభ్యులు వడ్డెర కులస్తుల పిల్లలకు గురుకుల పాఠశాలలో ఎటువంటి ఎంట్రన్స్ టెస్ట్ లేకుండా సీట్లను కేటాయించడంతోపాటు, బండ క్వారీలు, క్రషర్లపై పూర్తిగా వడ్డెర కులస్తులకే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించి బ్యాంకు కన్సల్టేషన్ లేకుండా వడ్డెర యువతకు లోన్లు ఇవ్వాలని, వడ్డెర కులస్తులకు రాజకీయంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని వినతిపత్రం కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వడ్డెర కులస్తుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎస్టీ జాబితాలో చేర్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు, గౌరవాధ్యక్షులు పీట్ల మల్లేష్, వడ్డెర సంఘం సభ్యులు జెరిపేట్ రాములు, శ్రీను, యాది, కె. హన్మంతు, సిహెచ్.రాజు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

అన్ని వర్గాల ప్రజల ఆశయాలు ఆకాంక్షలు హక్కులను రక్షణ కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి
ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్




కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ సమక్షంలో సమసమాజ స్వాప్నికుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశయాలు,ఆకాంక్షలు,హక్కులను అందించి రక్షణ కల్పించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల ఆశలు,ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా హక్కులను కల్పించి ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించారని తెలిపారు. ముందు చూపుతో రాజ్యాంగంలో అన్ని అంశాలను పొందుపరిచిన గొప్ప జ్ఞాని అంబేద్కర్ అని తెలిపారు. ఈరోజు ప్రతి ఒక్కరం తల ఎత్తుకొని జీవించగలుగుతున్నాం అంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు,విద్యార్థులు అంబేద్కర్ బాటలో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ మండలం చిన్నవార్వల్ ప్రాథమిక పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ డిసెంబర్ 6
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం




డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న రాంజీ మాలోజి సక్పాల్ భీమాబాయి దంపతులకు జన్మించాడు ఇతని అసలు పేరు భీమారావు రాంజీ అంబ వాడేకర్ వీరి వంశీకులు మహర్ కులానికి చెందినవారు ఇతని తండ్రి బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సుబేదారిగా పనిచేశాడు మహర్లను అస్పృశ్యులుగా చూడడం వల్ల అంబేద్కర్ చిన్నతనంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు అంబేద్కర్ చిన్నతనంలో ఎంతో కష్టపడి చదువుకొని గొప్ప ప్రయోజకుడు అయ్యాడు భారత రాజ్యాంగాన్ని రాయడం వల్లనే భారతదేశం లో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలు మరియు మహిళలకు హక్కులు వచ్చాయి అంబేద్కర్ యొక్క త్యాగం మరువలేనిది మనదేశంలో పుట్టినటువంటి ప్రతి ఒక్కరికి 18 ఏళ్లు నిండితే ఓటు హక్కు కావాలని ఎంతో పోరాటం చేసి సాధించి పెట్టాడు ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ యొక్క అడుగుజాడల్లో నడవాలని చెప్పడం జరిగింది ఇతను 1956 డిసెంబర్ 6 తారీఖున శ్వాస విడిచారు. ఈ కార్యక్రమంలో. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, ఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య, కె.వెంకటయ్య,కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఎన్నికైన వారికీ శుభాకాంక్షలు తెల్పిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ యువజన అధ్యక్షులు మౌనిష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, ఉపాధ్యక్షురాలు డప్పు పావని, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు హరి, 126 డివిజన్ అధ్యక్షులు వేణు గౌడ్, 127 డివిజన్ అధ్యక్షులు సోహెల్, 128 డివిజన్ అధ్యక్షులు బాలు, 129 డివిజన్ అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు గురు, షఫీ, 130 డివిజన్ అధ్యక్షులు సందీప్, ఉపాధ్యక్షులు శ్యామ్, 131 డివిజన్ అధ్యక్షులు అజిజ్ లకు శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగారావు , పద్మరావు, భాస్కర్ రెడ్డి, హరి కిరణ్, జీవన్ రెడ్డి, బెల్లం షామెల్, ఎం నర్సాగౌడ్, గుంజ శ్రీనివాస్, చాంద్ పాషా, పి గోపాల్, నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, బి. టి శ్రీనివాస్, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్, జగన్ మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## 100 వసంతాల ఉత్సవాలు విజయవంతం చేయండి-

సిపిఐ కరపత్రం ఆవిష్కరణ
వలిగొండ డిసెంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భావంచి నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంది అని అన్నారు.భారత దేశంలోనే మొదటిసారిగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దాదాపు 4500 మంది తెలంగాణ గడ్డ కొరకు అమరులై హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్, నాయకులు బొడిగ సుదర్శన్, మని మద్దె స్వామి, నవీన్,నరేష్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి.
# మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు,ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేయడమే కాకుండా అట్టడుగు ఎస్సీ వర్గాలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారి ఎదుగుదలకు కృషి చేశారన్నారు. నేడు చట్టాలు అమలు అవుతున్నాయి అంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అమలవుతున్నాయని స్పష్టం చేశారు. అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు తీసుకోవాలని, అన్ని వర్గాలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. భారత అత్యున్నత స్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ కు కట్టుబడి ఉన్నానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. అంబేద్కర్ ఏ ఒక్కరి సొత్తు కాదని బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు చిలుక రాజేశం, కల్లేపల్లి దేవేందర్, ఆర్నకొండ నరసయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ హకీం, ఎనగందుల నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశము.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను వార్షిక పరీక్షల వరకు రప్పించి, ఉత్తమ ఫలితాలు సాధించడములో తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ,తగు సూచనలు, సలహాలు ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క ప్రగతి, హాజరు, ప్రవర్తన, కళాశాల అభివృద్ధి వివిధ అంశాల మీద చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జర్నుతుందన్నారు. ఈ సమావేశానికి శీలం శంకర్ ఎంపీటీసీ, సీనియర్ అధ్యాపకులు శ్రీధర్, తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు,

# దేశానికి అంబేద్కర్ చేసిన సేవల స్ఫూర్తితో

పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అంబేద్కర్ 78వ వర్ధంతి సందర్భంగా లావణ్య హాస్పిటల్ సహకారంతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్06) సూర్యాపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు దేశానికి చేసిన సేవల స్ఫూర్తితో పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. ఈరోజు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా లావణ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని 17వ వార్డు చింతలచెరువులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు బిపి,షుగర్, గుండె పరీక్షలు ఉచితంగా నిర్వహించి లక్ష రూపాయల విలువ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మానవతావాదిగా ఈ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కృషి చేశారని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు సమానత్వాన్ని సాధించి అన్ని రంగాల్లో మెరుగైన అవకాశాలు సాధించాలని తపించారని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో కులాలు,మతాలతో సంబంధం లేకుండా ఐక్యంగా జీవించాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ స్ఫూర్తితో వారి వర్ధంతి సందర్భంగా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం కోసం లావణ్య హాస్పిటల్ యాజమాన్యం ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల మూలంగా పేదలు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత స్థితిలోకి రావాలని కోరారు. అంబేద్కర్ చూపిన బాటలో పయనించడం కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరం సందర్భంగా పేదలకు సంవత్సరం పాటు ఓపి ఫీజు లేకుండా ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు.అంతేకాకుండా వైద్య చికిత్స అవసరమైన వారికి వైద్య పరీక్షలు, ట్రీట్మెంట్లలో రాయితీలు కల్పిస్తామని ఈ సేవలు అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బట్టు గోపి, పడిదల జానకిరామ్, పాస్టర్ ఐజాక్, చింతలచెరువు కాలనీవాసులు మెరుగు మదన్,వేల్పుల నవీన్, వేల్పుల ప్రవీణ్,వేల్పుల ప్రభాకర్,వేల్పుల దేవయ్య, వల్దాస్ పాండు,కనుకు లింగయ్య అడ్వకేట్ లింగయ్య ,మరియమ్మ వెంకటమ్మ,పాపమ్మ, రామలమ్మ, మెరుగు బిక్షం లావణ్య హాస్పిటల్స్ సిబ్బంది చందు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం గింజలతో అంబేద్కర్ చిత్రం వేసిన రామకోటి రామరాజు

భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి
గజ్వేల్ ప్రజా గొంతుక




భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా బియ్యం గింజలను ఉపయోగించి అంబేద్కర్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో శుక్రవారం నాడు ఆవిష్కరించి ఘన నివాళు లు అర్పించిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్ అన్నారు. పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా జాతి నడిపించిన మహానుభావుడు ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు.

## డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన



కాంగ్రెస్ పార్టీ అనుమల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:06

భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నేడు అనుముల మండల కేంద్రంలో మున్సిపాలిటీ ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రరెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్, కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, తక్కెళ్ళపల్లి సైదులు, ప్రసాద్ నాయక్, మైనార్టీ నియోజకవర్గ సెల్ అధ్యక్షుడు మజహార్ మొయినిద్దీన్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మటి వెంకట్ రెడ్డి,పాంపాటి శ్రీనివాస్, గడ్డం రమణయ్య,నకరేకంటి సైదులు మాదిగ,నామిని సుధాకర్, కరెడ్ల నరసింహ,కుమార్,రాంరెడ్డి,తందితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 06:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, అంబేద్కర్ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో డా బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారికి ఘన నివాళి అర్పిస్తున్నాం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ పౌరులందరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం వర్తించేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులు డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి వంశీ, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, దళిత నాయకులు పర్లపెల్లి నాగరాజు, మైనారిటీ నాయకులు మొహమ్మద్ సజ్జు, పాతకాల సంపత్, మండల నాయకులు కవంపల్లి నవీన్, పాతకల ప్రవీణ్, రాచపల్లి శ్రీనివాస్, శనిగరపు మహేష్, రాచపల్లి కళ్యాణ్, చంద్రగిరి రజినీకాంత్, చెరుకు వసంత్, శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం భూపతి రావు నందు మాల మహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన ఘనత ఆయనకే దక్కిందని రాజ్యాంగానికి తీసివేయాలని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ కుట్రలు చేస్తున్నారని ఎలక్షన్లు రాగానే అంబేద్కర్ కాళ్లు నొక్కి దండం పెడుతున్నారని ఎలక్షన్లు అయిపోయినంక రాజ్యాంగాన్ని విమర్శిస్తున్నారు.ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని దాసరి శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజు.శనిగిరి.చిట్టిబాబు.వెంకటేశ్వర్లు.రమేష్.రామకృష్ణ.శ్రీను. నాగార్జున.రవికుమార్.శ్రీను.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా ప్రజాపాలన విజయోత్సవాలు

కోరుట్ల అసెంబ్లీ ప్రజాపాలన విజయోత్సవాల కో ఆర్డినేటర్ బాస వేణుగోపాల్ యాదవ్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల






కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించి ప్రజాపాలన విజయోత్సవాలను అయిలాపూర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నియమించిన కోరుట్ల అసెంబ్లీ ప్రజా పాలన విజయోత్సవాల కోఆర్డినేటర్ బాస వేణు గోపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా చాలా సంతోషంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, గృహ లక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నారని, పేద ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని, గత ప్రభుత్వం బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాయని, కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని, సన్న వడ్లకు రూపాయలు 500 బోనస్ ప్రకటించి వ్యవసాయాన్ని పండుగల చేశాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని,గల్ఫ్ దేశాలలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల నష్ట పరిహారం కింద అందిస్తున్నారని, బిఆర్ఎస్ ఏనాడు పట్టించుకున్న సందర్భం లేదని అన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అసమర్థత పాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రథసారథి సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం అన్ని వర్గాల సంక్షేమం, మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా ఉంచడం ఖాయమని అన్నారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, ఐలాపూర్ ప్యాక్స్ చైర్మన్ చింతకుంట సాయి రెడ్డి, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూడ బాపురెడ్డి, పల్లపు రాజు, జక్కుల రాజం,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నరసయ్య, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సరికెల్లా నరేష్, కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్,ఎక్స్ జెడ్పిటిసి తోటగంగాధర్, మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్,మరి పెల్లి జనార్ధన్,ఆర్మూర్ గంగాధర్, చిట్టిబాబు, శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,నాగునూరి గంగాధర్,ఆవు నూరి కాశిరెడ్డి, కుర్మ తిరుపతి, గడ్డం హన్మక్క,ఎనుగందుల పద్మ,రసూల్,మహేష్,తొట్ల మహేష్, పల్లపు అశోక్,అదీబ్,పొట్ట ఉపేందర్, సందరగిరి శివ, బింగి సారం శివప్రసాద్,చిరాగ్,రాజశేఖర్,చంద్రమౌళి, గంగాధర్, బక్కన్న,సాగర్,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ అంబేద్కర్ కు మానవ హక్కుల వేదిక ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



భారత రాజ్యాంగ నిర్మాత, పీడిత కులాల, మైనారిటీల, స్త్రీల హక్కుల నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో మానవ హక్కుల వేదిక కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులందరూ ఆయనకు ఘన నివాళి అర్పించారు. డాక్టర్ అంబేద్కర్ ఈ దేశాన్ని వివక్ష, అసమానతలు, హక్కుల ఉల్లంఘన లేని దేశంగా చూడాలని కలలు కన్నాడు. రాజ్యాంగం ద్వారా పౌరులందరికీ ప్రాథమిక హక్కులను, మైనారిటీలకు మత స్వేచ్ఛను, అణగారిన కులాల ప్రజలకు రాజకీయ, విద్యా, ఉద్యోగపరమైన రిజర్వేషన్లను అందించడంలో అంబేద్కర్ కీలక భాగస్వామిగా ఉన్నారు. మహిళలను హిందూకోడ్ బిల్లు ద్వారా సాంప్రదాయ అర్ధ బానిస సంకెళ్ళ నుండి విముక్తి చేయాలని కలలు కన్నారు. దేశంలో అసమానతలు, అణచివేతలు అంతమొందటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పడ్డ ఆరాటం చాలా గొప్పది. వారి జీవితం నిరంతర స్ఫూర్తిదాయకం.69 వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన వారిలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. ఎస్ తిరుపతయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్, సభ్యులు మారముల్ల కిరణ్, చైతన్య, సదానందం, సమ్మయ్య, కొత్తూరి కుమార్ లు ఉన్నారు. ఈ సందర్భంగా అనంతపురంలో జరగబోయే మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల మహాసభల కరపత్రాలను రేగొండ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ జి. క్రాంతి కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

కోరుట్లలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వ వర్ధంతి వేడుకలు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల






డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పలువురు వక్తలు కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్, ఆర్డిఓ జివాకర్ రెడ్డి, తహసిల్దార్ ఇట్యాల కిషన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కోరుట్ల సీఐ సురేష్ బాబు, కౌన్సిలర్లు మోర్తాడు లక్ష్మీనారాయణ ,బలిజ పద్మా రాజారెడ్డి లతూపాటు పలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ప్రస్తుతం మనము అన్ని హక్కులను పొందగలుగుతున్నామన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వారు కోరారు. జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చేయడమే కాకుండా అంబేద్కర్ సిద్ధాంతాలు, అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత దేశ ప్రజల అందరిపై ఉందన్నారు. ఆయన సిద్ధాంతాలు తెలవని వారు లేనిపోని ఆరోపణలు చేస్తారని, అలాంటి వారికి జ్ఞానోదయం కల్పించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చదువు కోవాలని, జ్ఞానంతోనే అన్ని సాధించవచ్చు అని అన్నారు. రాజ్యాంగం తో పాటు అన్ని మత గ్రంథాలు చదవాలని తద్వారా ప్రస్తుత యువతకు సమాజం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. అంబేద్కర్ ఒక కులానికి, ఒక వర్గానికి చెందిన వాడు కాదని, అంబేద్కర్ అందరు వాడని అన్నారు. దేశ నాయకులు కులాల కోసం పనిచేయలేదని, దేశానికోసం పనిచేశారని గుర్తు చేశారు. ఎవరి వర్ధంతి, జయంతులైన ప్రజలందరూ కలిసికట్టుగా నిర్వహించాలని కోరారు. ఈ వర్ధంతి వేడుకల్లో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య ,బలిజ రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బద్ది మురళి, మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపెల్లి నగేష్, మాదిగ సంఘ అధ్యక్షుడు శనిగారపు రాజేష్, మగ్గిడి వెంకటి, గంగా నరసయ్య, రాస భూమయ్య, చిట్యాల లచ్చయ్య, సామల వేణుగోపాల్, లక్ష్మణ్, మోర్తాడ్ రాజశేఖర్, దశరథం, దేవదాస్, బలిజ సంతోష్ కుమార్ ఉయ్యాల శేఖర్, అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జరగబోయే ఇంటర్ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కే పి డి వరరాజు అధ్యక్షతన ఇంపాక్ట్ ప్రోగ్రాం నిర్వాహకులు ఇంటూరి భాస్కరరావు భద్రాచలం వారి ఆధ్వర్యంలో పరీక్షల్లో టెన్షన్ పడకుండా ఎలా ఉండాలి, పరీక్షలు యందు ఒత్తిడికి గురి కాకుండా, ఆందోళన చెందకుండా పరీక్షలలో సమర్థవంతంగా ఎలా విజయం సాధించాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ మాట్లాడుతూ పరీక్షలకు ఇప్పటి నుండే ఒక ప్రణాళిక బద్ధంగా సంసిద్ధమై ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. సీనియర్ ఆధ్యాపకులు పవన్ కుమార్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ తెలిపిన విధంగా మానసిక ఒత్తిడికి గురికాకుండా ఎటువంటి భయాందోళన చెందకుండా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కొ కన్వీనర్ గా పొడిశెట్టి గణేష్

ప్రజా గొంతుగా ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 06



హనుమకొండ జిల్లా శాయంపేట మండలానికి చెందిన పొడి శెట్టి గణేష్ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ టైలరింగ్ వృత్తి చేస్తూ 2001 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేకసార్లు బైండోవర్స్, జైలు జీవితం,గడిపాను తెలంగాణ ఉద్యమంలో లాఠీలకు , తూటాలకు భయపడకుండ, శాయంపేటలో రిలే నిరాహారదీక్షలు,రైల్ రోకో, సాగారహారం,మిలి నియం మార్చ్,అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, నందగిరి రజినీకాంత్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫారం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై తెలంగాణ ఆత్మగౌరవం,సంక్షేమం కోసం, కృషిచేస్తానని తెలిపారు నాయొక్క సహకరించిన,చీమ శ్రీనివాస్ ,జ్యోతి రెడ్డి,ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నందగిరి రజినీకాంత్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు రవీందర్ ,ఉమ్మడి జిల్లా కోర్దినేటర్,రమేష్ జిల్లా మీడియా ఇంచార్జి అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి,అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో ఉప్పునుంతల మండలంలోని సింగారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. దీనిని ప్రజాస్వామ్య దేశంలో అందరు వ్యతిరేకించాలని అయన అన్నారు. జమిలి ఎన్నికలు భారతదేశం మొత్తంగా అమలు చేయాలని గట్టి ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారు. జమిలి ఎన్నికలు వస్తే ప్రజాస్వామ్యం కూని అవుతుందని ఆయన అన్నారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి కులాల మధ్యన చిచ్చు పెడుతుందని అయన అన్నారు. రాబోయే కాలంలో బిజెపి మతోన్మాద విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, సింగారం గ్రామ సీనియర్ నాయకులు చిన్న అంజనేయ,పెద్ద అంజనేయ,ఫీల్డ్ అసిస్టెంట్ రవి,మాజీ సర్పంచ్ తిరుపతయ్య,బాల్ లింగయ్య, నీలమల,అంతయ్య,వెంకటయ్య, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బి. రాములు,ఎం.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




హిందూస్తాన్ మెషిన్ టూల్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసి తరుపున పోటీ చేసి గెలుపొందిన కూన శ్రీశైలం గౌడ్. హెచ్ఎంటి తెలంగాణ యూనియన్ సుదర్శన్ రావుపై విజయం సాధించిన కూన శ్రీశైలం గౌడ్.



# ఘనంగా బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ 68వ వర్ధంతిని బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు సిపిఎం మండల కమిటీ మరియు కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి ఏసుపోగు బాబు ఉప్పర శ్రీను బంక శ్రీను పూలమాల వేశారు.నాయకులు దొండపాటి నాగేశ్వరరావు కిలారు సురేష్ తెల్లాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ప్రజలందరికీ ఆర్థిక రాజకీయ సామాజిక న్యాయం చేకూర్చుటకు ప్రజలు తమ యొక్క భావాలను వ్యక్తపరిచే స్వాతంత్రాన్ని, ప్రజల మధ్య అంతరాలు లేకుండా లేకుండా ఉండాలని రాజ్యాంగాన్ని నిర్మించారని స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించుటకు పోరాడారని ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ ని ప్రపంచ మేధావిగా గుర్తించి ఆయన జయంతి రోజైనా ఏప్రిల్ 14 ప్రపంచ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటించిందని, ఆయనకు 1990లో భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం కార్యదర్శి బంధంశ్రీనివాసరావు సిఐటియుమండల కన్వీనర్ వీరబాబు పార్టీ మండల కమిటీ సభ్యులు నరేష్ ఎస్.కె షీలార్ గద్దె రామారావు మచ్చగురవయ్య పాల్గొన్నారు.





# మధిర విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

మధిర రూరల్ సెక్షన్ ఏఈ ఎస్. మైథిలి ఆధ్వర్యంలో మధిర మండలం మాటూరు పేట గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ పొలం బాట కార్యక్రమానికి హాజరైన వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు రైతులు వ్యవసాయానికి విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని వ్యవసాయ ట్రాన్స్ఫారముల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సెక్షన్ ఎస్ ఎల్ ఐ పరిమి సత్యనారాయణ ఏఎల్ఎంలు బాబు సాహెబ్ నాగరాజు కృష్ణతో పాటు మాటూరుపేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 06



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గంగిరేని గూడెం గ్రామానికి చెందిన శానం కవిత కుమారస్వామి నిర్మించుకున్న నూతన గృహప్రవేశానికి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్ దాసరి బిక్షపతి, నల్లెల కుమారస్వామి, ఎండి రంజాన్, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, పెండెల కుమారస్వామి, వైద్యుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



వలిగొండ డిసెంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వలిగొండ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నగేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సబ్బండ వర్గాలకు హక్కులు కల్పించారాని ఆయన మహెూన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా మండల్ నాయకులు పాల్గొన్నారు

# మధిరలో వరస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్..

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




మధిర టౌన్ పరిధిలోని మొత్తం తొమ్మిది దొంగతనాలకు పాల్పడి సుమారు 8 లక్షల68 రూపాయలను దొంగిలించిన దొంగను చాకచక్యంగా అరెస్ట్ చేసిన టౌన్ ఎస్ఐ సంధ్య అదేవిధంగా దొంగిలించిన సో త్తును స్వాధీనం చేసుకున్న పోలీసులు. ఈ సందర్భంగా వైరా ఏసిపి రెహమాన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి టౌన్ ఎస్ఐ సంధ్య ను టౌన్ రెండవ ఎస్ఐ చంద్రశేఖర్ ను సహకరించిన సిబ్బందిని రివార్డ్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ మధు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంజమ్మ కి చిరు సన్మానం

ల మాజీ ఉపసర్పంచ్ అంజమ్మ కి మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి సన్మానించారు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 6 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండలం గొల్లూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆంజమ్మ కి చిరు సన్మానం చేసిన సబితమ్మ , అక్కడే ఉన్న పసిపాపలతో ముచ్చటిస్తూ వాళ్లకి చాక్లెట్లు ఇచ్చి కాసేపుసరదాగా గడిపారు మన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితఇంద్రారెడ్డి .వారు అప్పుడప్పుడు అంటాఉంటారు చిన్నారులతో పదినిమిషాలు గడిపితే పదిరోజుల అలసట తీరుతుందని.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి వేడుక

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక పూలమాలలతో నివాళులర్పించిన బోనాలపల్లి గ్రామ పెద్దలు మరియు నాయకులు ఎంపిటిసి మొగులయ్య గారు సర్పంచ్ మధు ధర్మారెడ్డి డీలర్ మన్యం సైదు రాములు రమేష్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.,

# పలువురి వివాహ వేడుకలకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి

వేలేరు మండలంలోని గొల్లకృష్ణం పల్లి గ్రామానికి చెందిన జినుకల విజయలక్ష్మి-శ్రీనివాస్ యాదవ్ కుమారుడు శివకుమార్-మైన మరియు వేలేరు గ్రామానికి చెందిన ఇట్టబోయిన బతుకమ్మ-పెద్దులు కూతురు అఖిల-రమేష్ ముదిరాజ్ వివాహము వారి నివాసాల వద్ద నిర్వహించగా సద్దాం హుస్సేన్ నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితో పాటు జుర్రు మల్లేశం, జుర్రు గాలయ్య, మహేందర్. వేలేరు గ్రామ వేద పండితులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని హాజరై అశీర్వదించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది





# మహనీయునికి ఘన నివాళులు

ప్రజా గొంతుకన్యూస్ రాయికల్



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు మండల ప్రవీణ్, రౌట్ల కిష్టయ్య.లక్ష్మణ్. దిలీప్ కుమార్,మురళి తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్. రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్.. పాక్స్ చెర్మన్ ముత్యం రెడ్డి మరియు తిరుపతి రెడ్డి.సంతోష్ రాజారెడ్డి మరియు వివిధ హెూదా లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.....

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రులు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 6 చిక్కిరి శ్రీకాంత్



మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావుతో కలిసి రంగారెడ్డి జిల్లాలో పలు వివాహా శు భకార్యములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు,మన ప్రియతమ నాయకురాలు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారతరాజ్యాంగన్నికాపాడుకుందాం

పాలడుగు నాగార్జున కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: డిసెంబర్: 06




మనువాదులు నిమ్న జాతులకు రక్షణ కల్పించే భారత రాజ్యాంగన్ని నిర్వీర్యం చేసే కుట్రలనుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందమని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. ఈరోజు నల్గొండ లోని స్థానిక భాస్కర్ టాకీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికీ పూలమాలంకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతు స్వాత్రంత్ర%శీ% వచ్చి 76 ఏండ్లు దాటినా నేటికీ రాజ్యంగా ఫలాలు దళిత గిరిజన నిమ్న జాతులకు అందలేదని అన్నారు.ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేసిందని రిజర్వేషన్ లేకుండా చేసిందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించుటకు ఉద్యమాలు చేయాలన్నారు. దళితులపైన దాడులు అత్యాచారాలు పెరిగి పోయాయాని ఆవేదనా వ్యక్తం చేశారు.సామజిక ఉద్యమాలలో ప్రజలు ప్రజాతంత్ర వదులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ నాయకులు పోలె సత్యనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కాపర్తిలో భారతరత్న కు ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: డిసెంబర్:06

భారతదేశ ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారత ప్రజల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుని వర్ధంతి సందర్భంగా పెద్ద కాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్,మాచర్ల యాదగిరి,ఏర్పుల గణేష్, చేకూరి మల్లేష్, చింతకింది అజయ్,బడే వంశీ,కుర్రు రాజు, ఏర్పుల సునీల్, ఎర్పుల మహేష్, ఎర్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో మానసిక బత్తిడి -నివారణచర్యల పైసదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్






బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మానసిక ఒత్తిడి నివారణ చర్యలు అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఇంటర్ విద్యార్థులు ఎదుర్కునే పలు మానసిక సమస్యలు పరీక్షల వలన కలిగే ఒత్తిడి మరియు విద్యార్థులలో పెరిగే ఆత్మహత్యలను అరికట్టే దిశగా ప్రోగ్రామ్ టెలిమానస్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. నెంబర్ టెలి మానస్ " కు టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను కేటాయించింది. దీనిగురించి బోనకల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.కౌమారదశలో విద్యార్థులు ఎదుర్కునే మానసిక బత్తిడికి గల కారణల గురించి ఏవిధంగా ఎదురోగయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మెడిటేషన్ మంచినిద్ర యోగా మంచిపుస్తక పఠకం స్నేహితులతో భావాలను పంచుకోవటం ద్వారా బత్తిడిని నివారించ వచ్చని తెలిపారు. మరియు బాలికలతో ఆమె ప్రతేకంగా సమవేశమయ్యారు. వారు ఎదుర్కునే పలు సమస్యలు తీసుకోవాల్సిన జగ్రత్తల గురించి వివరించారు. ఈ సమావేశంలో నళినిశ్రీ కళశాల కౌన్సిలర్లు శ్రీమతి లక్ష్మీకాంతం రామకృష్ణ డాక్టర్ కావ్య ఏ ఎన్ యం సరస్వతి కళాశాలు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వర్ధంతి

నివాళులర్పించిన మల్లు నందిని విక్రమార్క....
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







స్వాతంత్ర సమరయోధుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ.డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా,సామాజిక సంస్కర్తగా అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన కుల మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది తెలిపారు అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. ఈ అంబేద్కర్ వర్ధంతి రోజున ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి

ఘనంగా నివాళులర్పించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.
ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్





ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వయాపితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన నిర్మించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని రాజ్యాంగం సాక్షిగా తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మధిర బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు ఆళ్ల నాగబాబు నీలం రమేష్ మెట్టల ప్రసాద్ వంగవీడు మాజీ ఉపసర్పంచ్ దర్శిమురళి కందుల నాగబాబు నాగులవంచ రామారావు పరిస శ్రీనివాసరావు గుగులోతు కృష్ణ చీదిరాల రాంబాబు ఎస్కే ఖాదర్ రాకేష్ రవి అబ్దుల్ కురేష్ కోటేశ్వరరావు మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘన నివాళి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని బహుజన్ సమాజ్ వాది పార్టీ నాయకులు కంచర్ల సింహాద్రి, సోంది వెంకటరాజు ఆధ్వర్యంలో ములకపాడు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల సింహాద్రి మాట్లాడుతూ ఈ దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టి ఉండకపోయుంటే బహుజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు (బీసీ, ఎస్సీ, ఎస్టీల) బ్రతుకులు ఆగమ్య గోచరంగా ఉండేవి, సమాజంలో వీళ్ళని హీనంగా చూస్తున్న మనువాద పాలకుల నుండి కాపాడడానికి కంకణ బద్ధులై తన జీవితంతో, కుటుంబాన్ని సైతం త్యాగం చేసి ఎన్నో ఒడిదుడుకులను, అవమానాలను ఎదుర్కొని ప్రతి పౌరుడు, సమానత్వంగా సోదర భావంతో, స్వేచ్ఛగా బతకడానికి 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించడం జరిగింది. అందులో ప్రతి పౌరుడికి కావలసినవి మొత్తం కూడా పొందుపరచడం జరిగింది. కానీ నాటి నుండి నేటి వరకు ఈ దేశాన్ని పరిపాలిస్తున్న నాయకులు ఎందరు వచ్చిన బహుజనుల బ్రతుకులు మారడం లేదని ఆయన త్యాగం, కల నెరవేరాలంటే మాన్యశ్రీ కాన్షిరాం బహుజనుల కోసం స్థాపించిన బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యపడుతుందని అందుకు బహుజనులు బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ లందరూ ఏకమై భారత రాజ్యాంగాన్ని అనుసరించి సమస్యలకు పరిష్కార మార్గంవైపు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు సోంది వెంకట్ రాజు,కనుక సాగర్ , నక్క రవి, శ్రీను, రమేష్, రామకృష్ణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు అండగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు అందెల

అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం మంచి పద్ధతి కాదు - చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిరైతుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం కెవిఆర్ మరియు శ్రీరాములు అందెల ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 06 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకై 330 ఫీట్ల రోడ్డు కోసం భూములను కోల్పోతున్న రైతులను ఈరోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా సర్వే నిర్వహించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దనికి అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే శ్రీరాములు మాట్లాడుతూ త్వరలోనే రైతుల పక్షాన పెద్దన ఎత్తున నిరసన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు రైతులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం రైతులందరూ కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, కందుకూరు మండల్ మాజీ ఎంపీపీ మంద పాండు జ్యోతి, బిజెపి సీనియర్ నాయకులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ పాండు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, రైతు నాయకులు సుధాకర్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్..తెలంగాణకోసంమీరుచేసినత్యాగమేంటో చెప్పు

రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ ప్రజాపాలన పండగలో ప్రజలంతా భాగస్వాములు కావాలి
బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్రంలో అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందని, ప్రజాపాలన పండగలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 50వేల ఉద్యోగాలిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లోనే 50వేలకు పైగా కొలువులు ఇచ్చిందని తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.'మా ప్రభుత్వం వచ్చాక ఆస్పత్రుల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నం. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మీరు చేసిన దోపిడీ ఇంతా అంతా కాదు. ఒక్కొక్కటిగా బయటకు తీస్తం. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటికలలు కంటున్నరు. దొరల పాలన వద్దనే ప్రజలు కాంగ్రెస్?కు పట్టం కట్టారు. సామాన్యుడి పాలన ఈ రాష్ట్రంలో జరుగుతున్న నేపథ్యంలో.. తెలంగాణ ప్రజల యాస, భాష, కట్టుబాట్లు, సంస్కృతికి అద్దంపట్టే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుంది. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ అంటున్నరు. రాజీవ్ చేసిన సేవల గురించి కేటీఆర్‌కు తెలియదా...? దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం గురించి మాట్లాడే హక్కు మీకు లేదు. తెలంగాణ కోసం మీరు చేసిన త్యాగం ఏమిటో చెప్పాలి...? పదేండ్ల పాటు తెలంగాణ సంపద దోచుకున్న కుటుంబం.. కేసీఆర్ కుటుంబం. భూములు, నిధులు, నియామకాల పేరుతో అడ్డంగా దోచుకున్నారు. ఈనెల 9న సోనియాగాంధీ పుట్టిరోజు సందర్భంగా సెలబ్రేషన్స్ నిర్వహిస్తం' అని తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళ సంఘాల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:06





ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళ సంఘాల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు...నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో 28 290 సంఘాలు ప్రస్తుతం నడుస్తున్నాయి సంఘాలలో 297300 మంది మహిళలు సంఘాల సభ్యులుగా కొనసాగుతున్నారు..ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా 11,171 మంది ని సంఘాలలో లేనటువంటి సభ్యులని గుర్తించడం జరిగింది. గుర్తించిన వారందరినీ సంఘాల్లో చేర్పించడం జరిగింది. బ్యాంకు రుణాలు...మహిళలకు సంబంధించి బ్యాంకు రుణాలు ఈ ఆర్థిక సంవత్సరంలో నాగార్జునసాగర్ నియోజకవర్గపు పరిధిలో 4272 సంఘాలకు గాను 191 కోట్ల 41 లక్ష లు టార్గెట్ గా విధించగా 1105 సంఘాలకు 132 కోట్ల 72 లక్షలు రుణాలు ఇప్పించడం జరిగింది.. వడ్డీ లేని రుణం ప్రభుత్వం ప్రకటించిన వడ్డీ లేని రుణాలకు సంబంధించి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 9 77 సంఘాలకు గాను 37 లక్షల 93 వేల రూపాయలు మహిళా సంఘాల ఖాతాలలో సబ్సిడీ రూపంలో జమ చేయడం జరిగింది ఇందిరా మహిళా శక్తి లో భాగంగా...నూతన వ్యాపారాలు..ఇందిర మహిళా శక్తిలో భాగంగా సంఘాలలో ఉన్నటువంటి మహిళలు కొత్త వ్యాపారాలు నిర్వహించుకోవడానికి 3617 వ్యాపారాలు టార్గెట్ ఉండగా దాంట్లో 2105 మంది మహిళలు కొత్త వ్యాపారాలు ప్రారంభించడం జరిగింది..పాడి పశువులు..లకు సంబంధించి మన నియోజకవర్గ పరిధిలో 55 మందికి వాటి గేదెలు ఇప్పించడం జరిగింది..పెరటి కోళ్ల పెంపకం..పెరటి కోళ్ల పెంపకం నాకు సంబంధించి ఇప్పటివరకు 123 మంది సభ్యులకూ లబ్ధి చేకూర్చడం జరిగింది పెరటి కోళ్ల మదర్ యూనిట్ప్రతి మండలంలో ఒక యూనిట్ గుర్తించడం జరిగింది త్వరలో తమరి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుంది..శ్రీనిధి..శ్రీనిధి కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మన నియోజకవర్గమునకు 16 కోట్ల 51 లక్షలు టార్గెట్ ఉండగా నాలుగు కోట్ల 47 లక్షలు గ్రౌండ్ పూర్తి చేయించడం జరిగింది..

# ఆర్డీవో సందర్శన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండల రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలను భద్రాచలం రెవిన్యూ డివిజనల్ అధికారి కె. దామోదర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంలో భాగంగా 'ఎస్ఈఈఈపిసి' సర్వేనకు సంబంధించిన డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం కార్యాలయంలో సందర్శించి పలు విషయాలపై తహసిల్దార్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్, ఎంపీ ఓ రామకృష్ణ, సిసి రామ్ నాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు పిలుపు మేరకు వడ్డెర ఎస్టి సాధనకై ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పిట్ల మల్లేష్ శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే వివేకానంద ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్ల మల్లేష్ మాట్లాడుతూ.... అణగారిన తెలంగాణ వడ్డెర నవ్య తెగ గత 44 సంవత్సరాలుగా ఎస్టీ డిమాండ్ కోసం పోరాడుతున్నామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీ లో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారని, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు.గతంలో జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ....రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టీలుగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరుతూ గతంలో మీరు మా వడ్డెర కులం గురించి అసెంబ్లీలో మాట్లాడి మా కులానికి ఎంతో మేలు చేశారని ఇప్పుడు కూడా అసెంబ్లీలో మాట్లాడి మా వడ్డెర కులం గళం వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇరగదిండ్ల తిరుపతి,జిల్లా గౌరవ అధ్యక్షుడు శివరాత్రి బాలయ్య,జిల్లా నాయకులు వల్లెపు శ్రీను,వడ్డే రాములు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్




రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో జమ్మికుంట టౌన్ లో విద్యుత్ ఉద్యోగులు అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఫోర్ మెన్ సంపత్ సీనియర్ల ఇన్స్పెక్టర్ మునిష్ గారు, లైన్ ఇన్స్పెక్టర్లు గుల్లి రవీందర్, లైన్మెన్లు రవీందర్, శ్రీనివాస్, నరేష్, అసిస్టెంట్ లైన్మెన్లు, శ్రీనివాస్, గంగాధర్, పరమేష్, రాధాకృష్ణ, రాజన్న, రాజబాబు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశనీకి ధారీ చూపిన గొప్ప మేధావి డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్,

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాలలతో నివాళులు అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు,

ప్రజా గొంతుక , షాద్ గర్ 06:



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం భారత దేశంలో పాలన వ్యవస్థ సరైన పద్ధతిలో నడవాలంటే పునాదుల లాంటి అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అనుసరించాల్సిందేనని,బడుగు బలహీనవర్గాలకు సమానమైన హక్కులు సమకూర్చి, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, వారి అడుగుజాడల్లో నడిచి, వారి ఆశయాలు నెరవేరుస్తామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వల్ల అన్ని సామాజిక వర్గాలకు కావలసిన హక్కులు విలువలు దక్కుతున్నాయి, తన కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా ఈ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని దేశంలో ఉన్న ప్రతి పౌరుడు ఆదర్శంగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సమతా సైనిక్ దళ్ నాయకులు మల్లేష్, రామస్వామి, రామచందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లె పల్లి శ్రీను, ఎస్ ఎఫ్ ఐ చేవెళ్ల డి విజన్ అధ్యక్షులు అరుణ్, గణేష్, రాఘవేందర్, సత్తయ్య, తదితరులు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.



# మేడిపల్లి మండలం

బోడుప్పల్ మున్సిపాలిటీ ప్రజా గొంతుక 5 డిసెంబర్ 2024

అంబేద్కర్ ఆశయ సాధనాలు అందరు కొనసాగించాలి బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో గౌతమ్ నగర్ లో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సమైక్య సంఘాల అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ కులమత వర్గం ఉన్నోడు లేడు అని భేదం లేకుండా ఓటు హక్కును అందరు వినియోగించుకునే గా ఓటు హక్కును ప్రసాదించాడు ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశం అలాంటి మహనీయుని తలుచుకోవడం చాలా చాలా గొప్ప విషయంగా భావిస్తున్నానని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ అనిత యాదగిరి గారు, 12వ వార్డ్ కౌన్సిలర్ బొమ్మ కళ్యాణ్ గారు, గోపి రాములు గారు, గౌతమి నగర్ అధ్యక్షులు సారయ్య గారు, ముత్యాలు గారు దుర్గయ్య గారు రవి గారు గఫూర్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది

# మండల దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగాఅంబేద్కర్వర్ధంతి

దళిత మండల సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సింలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సింలు ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని సంఘం సభ్యులతో ఘనంగా నిర్వహించారు.అంగరంగ వైభవంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సింలు మాట్లాడుతూ ఈ దేశానికి దశ దిశను నిర్దేశిస్తూ భారత రాజ్యాంగం రాసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.దేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ రాజ్యాంగం రాశారని కొనియాడారు.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయగా దాన్ని వక్రీకరించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మతం పేరుతో ప్రజలను విడదీసే పాలన చేస్తోందని పేర్కొన్నారు.ప్రజాస్వా వాదులు అంబేద్కర్ వర్ధంతి రోజు సెక్యులర్ రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రతిన పూనాలన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బొలసాని భీమ్ రెడ్డి,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,కోశాధికారి చుక్కయ్య,మాజీ అధ్యక్షులు వెంకటేశం,బిఆర్ఎస్ అధ్యక్షులు రాంరెడ్డి,కాంగ్రెస్ అధ్యక్షులు బిఎస్. ఆంజనేయులు,హరికృష్ణ,నాయనాణ, పండారయ్య,వెంకటయ్య గౌడ్,జానకి రామ్,చెంద్ర లింగం,నాగరాజు,రాజు,క్రిష్ణయ్య,మహిపాల్,అంజిలయ్య గౌడ్,రఘువేందర్ గౌడ్,చెంద్ర శేఖర్,బుగ్గయ్య, రాంచేందర్,ఎల్లయ్య, వెంకటయ్య,బాబు, వెంకటయ్య,బిచ్చయ్య, నర్సిములు,శ్రీను,విష్ణు, ఆంజనేయులు,వినోద్, శ్రీనివాస్,వెంకట్రాములు, బాబు,వెంకటేష్,భాస్కర్, జంగయ్య,మొగులయ్య, వెంకట్,వెంకటయ్య, వెంకట్,శ్రీను,వెంకట్, రమేష్,బాలయ్య,బాను, మహేష్,మురళి,గణేష్

## మహమ్మదాబాద్ గ్రామంలో అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు



ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ డిసెంబర్ 6



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం భారత రత్న, భారత రాజ్యాంగ పిత మహుడు, బడుగు బలహిన వర్గాల జివితాలాలో వేలుగు నింపినా మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూల దండలు వేసి నివాళులర్పించిన టీ పి సి సి ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఈ రాములు భారత దేశం పౌరులందరికీ సమాన హక్కులు నిధులు రాజ్యాంగ పరంగా సమానత్వం సౌభ్రాతృత్వం సమానత్వం స్వేచ్ఛ కలిగి ఉండాలని మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి అడుగు జాడల్లో నడవాలని కోరుకుంటూ అప్పుడే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చినిగిన చొక్కైన తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం తీసుకో అని చెప్పిన మహానుభావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో. మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్. మాజీ కో ఆప్షన్ రహీం మాజీ యం పి టి సి అక్బర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్, రిటైర్ ముంతాజ్ అనంతయ్య. మాజీ సర్పంచ్ లు ఫాల్గుణ, రాజేశ్వర్, నీరటి యాదయ్య, అశోక్, బాబు, నాగన్న, రవి కుమార్, సురేష్, శ్రీనివాస్, శ్రీను, గోపాల్ గ్రామ యువజన సంఘం నాయకులు గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులను నిలిపివేసి ప్రజా పాలన చేయండి

టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 06




హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ మాట్లాడుతూ కారణాలు లేకుండా అక్రమ అరెస్టులు చేసి అధికార దాహంతో రేవంత్ రెడ్డి సర్కారు నియంత పోకడలకు పాల్పడుతుందని అధికారం ఉందికదా అని బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తే రాబోయే కాలంలో మీ నియంత పోకడలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఇలాంటి అక్రమ అరెస్టులు బంద్ చేసి ప్రజాపాలనపై దృష్టి పెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అందే దిశగా కృషి చేయాలని ప్రజా పాలన చేయని చేతగాని కాంగ్రెస్ నాయకులకు మేము సూటిగా సమాధానం చెప్తున్నాను ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకులరా ఇంకోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ప్రజల చేతుల్లోనే మీ ప్రజా పాలన అంతమవడం ఖాయమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మైలారం గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల శ్రీనివాసరెడ్డి పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్ శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గాజ రాజేందర్ శాయంపేట గ్రామ కార్యదర్శి ఎం డి రాజ్ మహమ్మద్ బిఆర్ఎస్ జిల్లా సెక్రటరీ అరికెళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## 41 వ డివిజన్లో అంబేద్కర్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

వరంగల్ తూర్పు 41 వ డివిజన్ కార్పొరేటర్ పూసల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత,దేశ తొలి న్యాయ శాఖ మంత్రి భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ ఈ కార్యక్రమంలో ఈదుల రమేష్ పోలేపాక యాదగిరి మంద రామకృష్ణ ఈదుల అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఈనెల 31 వ తారీకు నుండి 20-01-2025 వరకు నిర్వహించబోయే వైకుంఠ ఏకాదశి మహోత్సవాల ఏర్పాట్లను ప్రారంభించినట్లు ఆలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. డిసెంబర్ 31 వ తారీకు న మత్స్య అవతారం అలంకారంతో ప్రారంభమై జనవరి 8వ తారీకు వరకు దశావతార అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. జనవరి 9వ తారీకు న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని తెలిపారు. ఈ వైకుంఠ ఏకాదశి మహోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారని, ఇప్పటికే కొన్ని పనులకు టెండర్లు ఆహ్వానించి పనులు ప్రారంభించడం జరిగిందని, పర్ణశాల ఆలయానికి, ఆలయ పరిసర ప్రాంతాలకు రంగులు, లైటింగ్, హంస వాహనం ఏర్పాటు, ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు తదితర కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలియజేశారు.

# ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలను పరిష్కరించేందుకు హామీ

ప్రజా గొంతుక /తాండూర్:



ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం తాండూర్‌లోని తన నివాసంలో తాండూర్, బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్, కోట్పల్లి మండలాలకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్లు మహేందర్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు.ఆర్ఎంపీలు ఆరోగ్యశాఖ అధికారుల నుంచి అనవసరమైన వేధింపులు ఎదుర్కొంటున్నామని, తమపై అకారణంగా కేసులు నమోదు చేస్తున్నారని మహేందర్ రెడ్డికి విన్నవించారు. వారు తమపై నమోదైన కేసులను ఎత్తివేయాలని కోరారు.ఈ విన్నపంపై స్పందించిన మహేందర్ రెడ్డి, ఉన్నతాధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో, ముఖ్యంగా కరోనా సమయంలో, ఆర్ఎంపీ డాక్టర్ల అందించిన సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.ఆర్ఎంపీలు గ్రామీణ పేద ప్రజలకు అందించే వైద్యసేవలు అత్యవసరమైనవని గుర్తిస్తూ, తదుపరిలో ఇలాంటి వేధింపులు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ ఆరోగ్యరంగానికి ఈ సేవలు ఎంతో ముఖ్యమని మహేందర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో పలువురు ఆర్ఎంపీ డాక్టర్లు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## ఈ నెల8నఎర్రవల్లిలో కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం

ప్రజా గొంతుక /హైదరాబాద్:



ఈ నెల 8వ తేదీన ఎర్రవల్లిలోని తన నివాసంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ విషయాన్ని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు.ఈ సమావేశంలో ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్రమాలు, రాబోయే ఎన్నికల వ్యూహాలు, మరియు కీలక అభివృద్ధి అంశాలపై చర్చించనున్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పూర్తి హాజరు కావాలని సూచనలు పంపినట్లు సమాచారం.కేటీఆర్ పేర్కొన్నట్లుగా, ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలన్నదే లక్ష్యం. ముఖ్యంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలు, అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, మరియు పార్టీ నిర్వహణపై చర్చ జరిగే అవకాశం ఉంది.ఈ సమావేశం భవిష్యత్ ప్రణాళికలకు దిశానిర్దేశకంగా ఉండనుందని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

# ఉప్పల్ మండలం

చిలకనగర్ డివిజన్ ప్రజా గొంతుక ప్రతినిధి 6 డిసెంబర్ షెడ్యూల్ కులాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



చిలక నగర్ డివిజన్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొంద్ర రాములు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ లీడర్ జల్లి మోహన్ గారు, చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ గీత మాట్లాడుతూ అంబేద్కర్ మనకు ఇచ్చినటువంటి గొప్ప ఆయుధం ఓటు ఈ ఓటు ద్వారా మనం సరైన నాయకున్ని ఎన్నుకోవడానికి ఒక గొప్ప అవకాశం గా మనకు అందించారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డేవిడ్, శేఖర్, రామచంద్రం ,పురుషోత్తం, లింగస్వామి, అంజన్ , నర్సింగరావు, నర్సింహ, అశోక్ ,నాగయ్య,ఇంకా పార్టీలలీడర్లు తదితరులు పాల్గొనడం జరిగింది

# అట్టడుగు బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

టీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య మాదిగ
టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్06) సూర్యాపేట:



రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, అట్టడుగు బడుగు, బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వలనే పేద, దళిత వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అనుగుణంగా ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, ప్రజలకు కల్పిస్తూ పాలకులు ప్రజలకు పరిపాలన అందిస్తున్నారని చెప్పారు. దేశ ప్రజలకు ఆయన ఒక దిక్సూచి అని కుల వివక్షత సామాజికపరమైన అసమాన తలకు వ్యతిరేకంగా ప్రజలకు సామాజిక న్యాయం కావాలనే సంకల్పంతోనే రాజ్యాంగ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, పేద ప్రజల అభ్యున్నతికి పాలకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఎమ్మార్పీ స్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, పట్టణ అధ్యక్షుడు పిడమర్తి మధు, ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షుడు బొల్లె అశోక్, మంద మహేష్, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య రజక తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన దుమ్ముగూడెం మండలంలో చోటుచేసుకుంది. దుమ్ముగూడెం మండలం పెద్ద ఆర్లగూడెం గ్రామ శివారులో శు క్రవారం దుమ్ముగూడెం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా కారులో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వ్యక్తులు బానోత్ కిరణ్(30) తండా ధర్మారం గ్రామం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా. ఖగపతి ధకడ్(50) బెజంగి గ్రామం మల్కాజ్గిరి జిల్లా ఒరిస్సా రాష్ట్రం గా గుర్తిస్తూ, వారి వద్ద నుండి సుమారు 24.5 లక్షలు రూపాయలు విలువ చేసే 97.62 కేజీల గంజాయి, ఒక కార్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు కాబడిన ఇద్దరు వ్యక్తులు కొంతమందితో కలిసి ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతం నుండి నిషేధిత గంజాయి కొనుగోలు చేసి తెలంగాణ ప్రాంతానికి రహస్యంగా సరఫరా చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు దుమ్ముగూడెం పోలీసులు తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణ కు విఘాతం కలిగించేలా ఎవరైనా నిషేధిత మాదకద్రవ్యాలు అమ్మిన, కొన్న, సరఫరా చేసిన, వినియోగించిన, నిల్వ ఉంచిన, సాగు చేసిన, నిషేధిత మాదకద్రవ్యాలకు సంబంధించిన ఏ ఇతర కార్యక్రమాల్లోనైనా పాలుపంచుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయి అని తెలియజేశారు. అటువంటి వ్యక్తుల సమాచారం ఎవరికైనా తెలిస్తే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి

1) సీఐ దుమ్ముగూడెం:: 8712682115
2) ఎస్సై-1 దుమ్ముగూడెం:: 8712682118
3) ఎస్సై- 2 దుమ్ముగూడెం:: 8712682117 సమాచారం తెలుపగలరని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా అయన విగ్రహానికి నివాళులు అర్పించిన నాయకులు

ప్రజాగొంతుక,చౌడాపూర్:డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు అశోక్,ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రం లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ మండల అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ...ఒకప్పుడు భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచిన వారంతా ఇప్పుడు దానిని నెత్తిన పెట్టుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.వారు ఒక ప్రక్క రాజ్యాంగాన్ని కీర్తిస్తూనే డా.బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠశాలల్లో పాఠ్యాంశంగా పెట్టకపోవడం చూస్తే బుద్ధిపూర్వకంగా ప్రభుత్వాలు ఆయన్ని నిర్లక్ష్యం చేయడమే అని చెప్పక తప్పదు.భారత రాజ్యాంగం అర్థం కావాలంటే రాజ్యాంగం ఎవరు వ్రాసారు అనేదే కాకుండా ఏ మూలాల నుండి ఏ సిద్ధాంతాల నుండి రాజ్యాంగం రూపొందించబడిందో తెలిస్తే అర్థమవుతుంది.భారత రాజ్యాంగం సూత్రాలు 'ప్రియాంబుల్' వారికి అర్థమయితేనే వారు దేశభక్తిని, జాతీయ భావాలను,వ్యక్తిత్వ నిర్మాణతను కలిగి ఉంటారు అని అన్నారు..ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బందయ్యా,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ప్రభు,చాకలి యాదయ్య,కృష్ణయ్య, కేశవులు,నర్సిలు,జంగయ్య,సుందరకాండ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో స్వర్ణకార ఫెడరేషన్ ను ఏర్పాటు చేయాలి

ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేణుమాధవ్ ను సన్మానించిన స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి తొగిటి మురళి, స్వర్ణకారులుప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమానికి స్వర్ణకార ఫెడరేషన్ నుఏర్పాటు చేసి స్వర్ణకారుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలని స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు తొగిటి మురళి అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావడంతో ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భాగమైన స్వర్ణకార, వృత్తి కళాకారులు నేడు ఉపాధి కరువై వృత్తి వదలలేక ఇతర పనులు చేయలేక అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంబ్యాంకు లోన్ ద్వారా బంగారు బిస్కట్లను స్వర్ణకారులకు అందిస్తున్నారని, అలాగే స్వర్ణకార ఫెడరేషన్ను ఏర్పాటు చేసి స్వర్ణకారుల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరహాలో ఏర్పాటు చేసినట్లు తెలంగాణ రాష్ట్రంలో కూడా స్వర్ణకార ఫెడరేషన్ ను ఏర్పాటు చేయాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారుల నారాయణ్ దాసు రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు అనుముల బ్రహ్మచారి, రాగి శ్రీనివాసచారి, అనుముల గోవిందచారి, భాస్కరాచారి, రహీం, రమేష్, తంగేళ్లపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన వెంకట్రామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 06:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం గ్రామస్థులకు ద్వారా తెలుసుకొని వారి కుటుంబాని కి పాక్స్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి 5,000 వేల రూపాయలు వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి అన్న చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మైసయ్య యాదవ్,తాటికొండ నరసింహులుగౌడ్, మన్నె లక్ష్మణ్, తూప్రాన్ వీరేష్, అక్క మూల యాదగిరి,నరసింహచారి,ఎండి జావిద్,తూప్రాన్ మహేష్, పెద్దవల కృష్ణ,సుంక వెంకటేష్,కుమ్మరి ఆంజనేయులు,నాగరాజు,పద్మాకర్, వీరాచారి,షేక్ హుస్సేన్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండలం

బోడుప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి 6 డిసెంబరు 2024



అరుణోదయ వ్యవస్థకురాలు విమలక్క50 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా పాంప్లెంట్లు విడుదల చేస్తూ ఈనెల 14 ,15 జరిగే ఆధ్వర్యంలో కళాకారుల మీటింగ్లో పాల్గొనాలని కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వవర్ధంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు ఇంకా ఈ కార్యక్రమంలో బోడుప్పల్ అంబేద్కర్ సమైక్య సంఘాల అధ్యక్షులు రాపోలు రాములు గారు, సీనియర్ నాయకులు గోపి రాములు గారు, సినీ డైరెక్టర్ బొమ్మకు మురళి గారు25వవ కార్పొరేటర్ పద్మ జయరాములు గారు బిక్షపతి తదితరులు పాల్గొనడం జరిగింది

## మేడిపల్లి మండలం



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ కి అధ్యక్షులు జరిగిన ఎన్నికల్లో బబ్బుల శ్రీకాంత్, రాపోలు రాము,, ఇంద్రసేన పోటీ పడగా అత్యధిక ఓటింగ్ మెజారిటీతో బబ్బుల శ్రీకాంత్ యాదవ్ గారు గెలుపొందారు శ్రీకాంత్ గారు మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు సంక్షేమ పథకాలు పేద వర్గాలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మేయర్ ,డిప్యూటీ మేయర్ , కో ఆప్షన్ సభ్యులు, కార్పొరేటర్లు సీనియర్ కాంగ్రెస్ లీడర్లు అభినందనలు తెలియజేశారు

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :




భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎక్స్ రోడ్డులో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికకి దక్షిణ తెలంగాణ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు మాదిగ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన భారతదేశానికి అందించినటువంటి రాజ్యాంగఫలాలవల్లే అన్ని వర్గాల ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఇలాంటి మహా మేధావులను సామాన్య ప్రజలు ఎప్పటికీ మరువరాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెటి లక్ష్మణ్,కనుకు జానయ్య, చింత సైదులు, ఏర్పుల నవీన, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు హరీష్ ను సన్మానించిన పలువురు నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం యూత్ అధ్యక్షుడుగా గెలుపొందిన ఎద్దు హరీష్ ను గోపాల్ నగర్ ,చిన్న రామచర్ల, పోచన్నపేట, కొన్నే, బచ్చన్నపేట, నారాయణపురం పడమటి కేశవపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జంగిటివిద్యనాథ్, మాసాపేట రవీందర్ రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, అక్కిరెడ్డి శ్రీధర్, గణపురం నాగేష్, నల్ల మహేందర్,హరిబాబు, బత్తిని వెంకటేష్, బోయిని కొండ స్వామి, మేకల ఉపేందర్ రెడ్డి, కోక్కలకొండ బాబు, నిమ్మ కరుణాకర్ రెడ్డి కల్లెం రమేష్, వద్ది ఎల్లయ్య, పస్తం పోచయ్య,చింతల కర్ణాకర్ ,నీల నవీన్, అంబాల ఆగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.










## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**




మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై నిర్వహించే నిరసన కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి,టిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్, కేసిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్, మండల నాయకులు వడ్డేపల్లి యాకంరెడ్డి, సోషల్ మీడియా బచ్చన్నపేట టౌన్ ఇంచార్జ్ కర్రే సురేష్ దేవరకొండ క్రాంతి కుమార్ నాయకులను ముందస్తుగా పోలీస్ వారు అరెస్టు చేయడం జరిగింది.మాజీసర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి,పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కక్ష సాధింపు చేస్తుందని మండిపడ్డారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నిడిగొండ శ్రీనివాస్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబోడ పట్ల లింగమ్మ చంద్రయ్య ఏకైక కుమారుడు శివాజీ వివాహ వేడుకలో పాల్గొన్న టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ఆశీర్వదించారు. అదేవిధంగా బీర్ల కుమారస్వామి కళాబృందం సభ్యులు ,బీర్ల యాలం బీర్ల రామస్వామి ,బీర్ల కుమారస్వామి బీర్ల తిరుపతి బీర్ల రమేషు తదితరులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించడం జరిగినది. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యంగా అభివృద్ధి పథంలో ఉండాలని, నిండు నూరేళ్ల ఆయుషుతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని ఆశీర్వదించడం జరిగినది.

## ప్రపంచం మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### దళిత సంఘం నాయకుడు అల్వాల ఎల్లయ్య



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో విగ్రహానికి దళిత సంఘాల నాయకుడు అల్వాల ఎల్లయ్య పూలమాలలువేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని,రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర



న్యాయశాఖ మంత్రి, భారతరత్న, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని ఆయన సమర్థించాడు. అంటరానివారుగా భావిస్తున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజం బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని, అటువంటి వారిని ఇతర వర్ణముల వారందరూ గౌరవించాలని అన్నారాన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్, మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల నరసయ్య, బేడ బుడగ జంగాల మండల అధ్యక్షుడు సిరిపాటి రామదాసు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కూరాకుల రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు అల్వాల నర్సింగరావు, అల్వాల రాజు, మైనార్టీ నాయకుడు ఎండి యాకూబ్ భాష, దళిత నాయకుడు గంధ మల్ల నరేందర్ గంధ మల్ల ఇస్తారి, అల్వాల రమేష్ కర్రే భాస్కర్, కర్రె వెంకటయ్య, తమ్ముడి మహేందర్, పల్లపు యాదగిరి, జార్జి, ఎస్టి వర్గం నాయకులు కూరాకుల సుభాష్, బీసీ సంఘం నాయకుడు నల్లగోని బాలకిషన్ గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, తేలుకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్బి.ఆర్.అంబేద్కర్కుజగదీశ్వర్గౌడ్ఘననివాళి




శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 6 (ప్రజాగొంతుక) :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా నల్లగండ్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్, బాలింగ్ యాదగిరి గౌడ్, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యంరావుని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 6 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాకీర్ రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అసిఫ్ పటేల్ మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యంరావుని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆయనను శాలువాతో సతకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనయూత్ కాంగ్రెస్ నాయకులకు సత్యంరావు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ వారికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్ జిల్లాఅధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి ప్రధాన కార్యదర్శి అనిల్ రావు యూత్ కాంగ్రెస్ నాయకులు ఘౌసీఫ్ ఎన్ఎస్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

## రేవంత్ రెడ్డి, కొమ్మూరి చిత్రపటాలకు పాలభిషేకం

ప్రజా గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండల జనగామ డిసిసి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి ప్రధాన చౌరస్తా వద్దకు ర్యాలీ నిర్వహించి, చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి, కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా చాలా సంతోషంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, గృహ లక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నారని, పేద ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని, గత ప్రభుత్వం బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాయని, కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని, సన్న వడ్లకు రూపాయలు 500 బోనస్ ప్రకటించి వ్యవసాయాన్ని పండుగల చేశాయని ,బిఆర్ఎస్ ఏనాడు పట్టించుకున్న సందర్భం లేదని అన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అసమర్థత పాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రథసారథి సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం అన్ని వర్గాల సంక్షేమం, మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా ఉంచడం ఖాయమని అన్నారు.. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, మాసాపేట రవీందర్ రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, కోడూరి మహాత్మాచారి, అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్, ఆముదాల మల్లారెడ్డి, ఇజ్జగిరి రాములు,పిన్నింటి నారాయణరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, మట్టి బాలరాజు, అంబాల ఆగయ్య గౌడ్, నిమ్మ కరుణాకర్ రెడ్డి,అక్కిరెడ్డి శ్రీధర్,గణపురం నాగేష్, శ్రీధర్ రెడ్డి,ఎద్దు నాగయ్య, దాచేపల్లి రాజయ్య, దేవరకొండ రమేష్, వద్ది ఎల్లయ్య, సిరిపాటి రామదాసు, చింతల కర్ణాకర్, కోక్కల కొండ బాబు , బోయిని కొండస్వామి, ఎద్దు నాగయ్య, అఖిల్ మాల, అభి,మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ , ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల మహేందర్, మహిళ అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం అన్ని రాజ్యాంగంలో







కెల్లా అతిపెద్ద రాజ్యాంగం అని అంబేద్కర్ బడుగు బలహీన అణగారిన వర్గాల వారి కోసం పోరాడారని ఆయన గొప్ప మానవతావాది అని ,ప్రతి భారతీయుడు యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జంగిటివిద్యనాథ్, నిడిగొండ శ్రీనివాస్, బాలకిషన్ గౌడ్,పిన్నింటి నారాయణరెడ్డి, కోడూరి మహాత్మాచారి, అల్వాల ఎల్లయ్య, ఆముదాల మల్లారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, నల్ల మహేందర్, మట్టి బాలరాజు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, అంబాలా ఆగయ్య గౌడ్, అక్కిరెడ్డి శ్రీధర్, ఆంజనేయులు గౌడ్ ,కోక్కలకొండ బాబు, శ్రీధర్ రెడ్డి, శ్రీపతి అనిల్, వద్దీ ఎల్లయ్య, సిరిపాటి రామదాస్, చింతల కర్ణాకర్, మహిళా అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.